


## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, మే 30


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 31, మే 2026 | 16 పేజీలు


# పర్యావరణాన్ని పరిరక్షించండి




- వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దు
- దుష్పరిణామాలు సంభవిస్తున్న వైనం
- కేసులు నమోదు చేస్తామని పోలీస్ శాఖ హెచ్చరిక
- అంతటా అవగాహన సదస్సులు
- సూచనలిస్తున్న కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

వ్యవసాయ భూముల్లో వరి కొయ్యలకు నిప్పులు పెట్టవద్దని, ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తుందని ఒకవైపు అధికారులు, మరోవైపు పోలీస్ శాఖ సిబ్బంది సూచిస్తున్నప్పటికీ రైతులు పెడచెవిన పెడుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రోజురోజుకు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఒకచోట వరి కొయ్యలకు నిప్పులు పెడితే మంటలు వ్యాపిస్తూ పక్కనున్న మామిడి, నిమ్మ తదితర తోటలకు అంటుకుంటున్నాయి. దీంతో మామిడి , నిమ్మ చెట్లు బుగ్గిపాలవుతున్నాయి. వ్యవసాయ భూముల్లో ఉన్న విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు, విద్యుత్ తీగలు తగలబడి పోతున్నాయి. మంటలు వ్యాపిస్తూ వస్తున్న క్రమంలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

దట్టంగా పొగలు కమ్ముకోవడంతో రహదారులపై రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. అంతేకాకుండా ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో గ్రామాల స్థాయిలో సర్పంచులు, కార్యదర్శులు రైతులు, కూలీలతో సమావేశాలను ఏర్పాటు చేస్తూ వరి కొయ్యలకు నిప్పులు పెట్టవద్దని సూచిస్తున్నారు. నిర్లక్ష్యం చేస్తే జరిమానాలు విధించడంతోపాటు పోలీసులకు చెప్పి అందుకు బాధ్యులైన వారిపై కేసులు కూడా నమోదు చేయిస్తానని హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో గత రెండు రోజులుగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. ఒకవైపు గ్రామపంచాయతీల సర్పంచులు, మరోవైపు పోలీస్ శాఖ, రెవెన్యూ,





## జాతీయ రహదారిపై ట్రావెల్స్..
# బస్సు దగ్ధం

**ఇంజిన్‌లో మంటలు గమనించి వెంటనే ఆపేసిన డ్రైవర్**

- ప్రయాణికులు వెంటనే దిగిపోవడంతో తప్పిన పెను ప్రమాదం..
- డ్రైవర్ అప్రమత్తతతో 36మంది ప్రయాణికులు సురక్షితం

**చిట్యాల రూరల్, మే 30, ప్రభాతవార్త**

ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65పై శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఇంజిన్‌లో మంటలు చెల రేగడాన్ని గమనించిన డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సును వెంటనే రహదారి పక్కకు నిలిపివేసి ప్రయాణికులను సురక్షితంగా బయటకు పంపించడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెయిన్‌బో ట్రావెల్స్ కు చెందిన ఎన్ఎల్ 07 బి0886 నెంబరు గల ప్రైవేటు ట్రావెల్స్ బస్సు శుక్రవారం రాత్రి 8:45 గంటలకు హైదరాబాద్‌లోని లింగంపల్లి నుంచి కాకినాడకి 36 మంది ప్రయాణికులతో బయలుదేరింది. శనివారం తెల్లవారుజామున 2.40 గంటల సమయంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారుకు రాగానే అంతర్గతంగా చోటుచేసుకున్న



# ఆసరా కోసం ఆర్తనాదం..!

- నాలుగేళ్లుగా కొత్త పింఛన్లకు బ్రేక్
- తీరని కష్టాలు..
- తొలగని కన్నీళ్లు
- ప్రభుత్వం నుంచి స్పష్టత లేక అర్హుల్లో ఆందోళన
- వేలాది దరఖాస్తులు పెండింగ్..
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ఆసరా ఎప్పుడు..? అంటూ ఎదురు చూస్తున్న పేద కుటుంబాలు



**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

వృద్ధాప్యం వచ్చాక కూలి పనులు చేయలేని వారు, భర్తను కోల్పోయి కుటుంబ పోషణ భారాన్ని మోస్తున్న మహిళలు, శారీరక వైకల్యంతో ఉపాధి కోల్పోయిన వికలాంగులు, దీర్ఘ కాలిక అనారోగ్యంతో బాధపడు తున్న నిరుపేదలు... ఇలా సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు జీవనాధారంగా నిలిచిన ఆసరా

# ప్రభుత్వ ఉద్యోగుల డిష్యూం.. డిష్యూం..



- సీనియర్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి మధ్య వివాదం
- సీనియర్ అసిస్టెంట్‌ను వెల్లనివ్వకుండా అడ్డుకున్న కార్యదర్శి
- కార్యదర్శి పై చేయి చేసుకున్న సీనియర్ అసిస్టెంట్

**గరిడేపల్లి, మే 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఇద్దరు ఉద్యోగస్తుల మధ్య వివాదం

## పర్యావరణాన్ని పరిరక్షించండి

### మొదటి పేజీ తరువాయి..

వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులు, కూలీలతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పులు పెడితే కలిగే దుష్పరిణామాలను వివరిస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత రైతులపై ఉందని సూచిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు 23 మండలాలలో అవగాహన సదస్సులు కొనసాగుతున్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 869 గ్రామపంచాయతీలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలలో 428 గ్రామపంచాయతీలలో అవగాహన సదస్సులు జరుగుతున్నాయి. ఉపాధి కూలీలు పనులు చేసే వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ శనివారం సూర్యాపేట మండలం కాసరబాద్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలకు నిప్పులు పెడితే భూమి సారవంతం కోల్పోతుందని ఆ తర్వాత దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని దీంతో పంట దిగుబడి తగ్గుతుందని వారు సూచించారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని సదరు భారం రైతులపై పడుతుందన్నారు. వాతావరణ కాలుష్యం తో పాటు రహదారులపై వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. మంటలు వ్యాపించి పక్కనున్న పండ్ల తోటల రైతులు కూడా నష్టపోతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎవరైనా వరి కొయ్యలు తగలబెడితే జరిగే ప్రమాదాలకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో సదస్సులు నిర్వహించి వరి కొయ్యలకు నిప్పులు పెడితే జరిగే నష్టాలను తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులు కూడా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సమయంలో కూడా రైతులకు వరి కొయ్యలకు నిప్పులు పెడితే వచ్చే నష్టాలను తెలియజేస్తున్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో సీజన్ ధాన్యం సేకరణ చివరి దశకు చేరుకుంది. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల్లో 3,39,065 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. మరో 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ సీజన్లో జిల్లాలో 4.10 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో 9,035 మెట్రిక్ టన్నులు సన్నాలు, 3,81,604 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం ధాన్యం జిల్లాలో ని 354 కొనుగోలు కేంద్రాలకు వచ్చింది. ఇప్పటివరకు 8,036 మెట్రిక్ టన్నులు సన్నాలు, 3,31, 029 మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలను కొనుగోలు చేశారు. జిల్లాలో కొనుగోళ్లు పూర్తి చేసిన 193 కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. మిగిలిన కేంద్రాలలో ధాన్యం కొనుగోలు జరుగుతుంది. నాలుగైదు రోజుల్లో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ముగించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేశారు. ఆయా జిల్లాల్లో మంత్రులు సమావేశాలు నిర్వహించి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రైతులకు నష్టం జరగకుండా చూస్తామని ఇచ్చారు. దీంతో నాలుగైదు రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగియనుంది. వానాకాలం సాగు ప్రణాళికపై అధికారులు దృష్టి సారించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాకపోవడంతో వానాకాలం సాగు ప్రణాళిక రూపొందించలేదు. ప్రస్తుతం అధికారులు కార్యాచరణ రూపొందించే పనిలో ఉన్నారు. జిల్లాలో ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేయాలి అనే విషయమై ప్రణాళిక రూపొందిస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వరి, పత్తి సాగు చేస్తారు. మిగిలిన పంటలు అంతంత మాత్రమే సాగు చేస్తారు. రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు.

## జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సు దగ్ధం

### మొదటి పేజీ తరువాయి..

పొగలు రావడం ప్రారంభమైంది. దీన్ని గమనించిన డ్రైవర్ నాగరాజు వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. డ్రైవర్, క్లీనర్ ప్రయాణికులను గట్టిగా అరుస్తూ కిందికి దిగిపోవాలని సూచించారు. దీంతో నిద్రలో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురై హుటాహుటిన బయటకు పరుగులు తీశారు. అందరూ సురక్షితంగా దిగిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులంతా ప్రాణాలతో బయటపడినప్పటికీ... లగేజ్ క్యాబిన్‌లోని బ్యాగులు, ఇతర విలువైన సామాగ్రి బస్సులోనే పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులో మంటలు చెలరేగడానికి ప్రాథమికంగా బ్యాటరీ లేదా ఇంజిన్ విభాగంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం కారణంగా 65 నెంబర్ జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు, ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం ప్రయాణికులను మరో బస్సులో గమ్యస్థానాలకు పంపించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**అగ్నిప్రమాదాలతో ప్రయాణికుల్లో ఆందోళన..**

జాతీయ రహదారి 65పై ఇటీవల వాహనాల్లో అగ్నిప్రమాదాలు పెరుగుతుండటం ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇదే ప్రాంతానికి సమీపంలో గతేడాది నవంబర్ 11న విహారి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలిపోవడం కలవరానికి గురిచేస్తోంది. ప్రైవేటు వాహనాల్లో మంటలను అర్పడానికి ఎలాంటి పరికరాలు లేకపోవడం, ఫిట్నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పడంతోనే తరచు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న ట్రావెల్స్ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆసరా కోసం ఆర్తనాదం..!

### మొదటి పేజీ తరువాయి..

పింఛన్ల కోసం జిల్లాలో వేలాది మంది ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే నాలుగేళ్లుగా కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోవడంతో వారి జీవితాల్లో ఆశ కంటే ఆవేదనే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రతి నెల వచ్చే పింఛన్ తమ కుటుంబానికి అండగా నిలుస్తుందనే ఆశతో ఎన్నో కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత కొత్త పింఛన్ల మంజూరవుతాయని గంపెడాశలు పెట్టుకున్న ప్రజలకు ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన లేకపోవడంతో నిరాశ అలుముకుంది. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, ప్రజాప్రతినిధుల కార్యాలయాల్లో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే.. ఆసరా పింఛన్లు ఎప్పుడు మంజూరు చేస్తారు?వేల సంఖ్యలో పెండింగ్ దరఖాస్తులుప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కొత్త ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తులు సమర్పించారు. గ్రామ సభలు, ప్రత్యేక శిబిరాలు, మండల స్థాయి కేంద్రాల్లో అర్హులు తమ వివరాలను నమోదు చేసుకున్నారు. చాలా మంది అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించి నెల తరబడి ఎదురు చూస్తున్నారు.అయితే ఈ దరఖాస్తుల పరిశీలన ఏ దశలో ఉంది? అర్హుల జాబితా సిద్ధమైందా? కొత్తగా ఎంతమందికి పింఛన్లు మంజూరు చేయనున్నారు? అనే అంశాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం వెలువడలేదు. దీంతో దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

**వృద్ధుల బాధలు వర్ణనాతీతం...**

గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది వృద్ధులు కూలి పనులు చేసే పరిస్థితిలో లేరు. వయస్సు పైబడటంతో ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మందుల ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కుటుంబ సభ్యులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పింఛన్ వస్తే కనీసం మందులు కొనుక్కోవచ్చుని, వ్యక్తిగత ఖర్చులు తీర్చుకోవచ్చని ఆశించిన వృద్ధులకు కొత్త మంజూర్లు లేకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోంది. కొందరు అప్పులు చేసి వైద్యం చేయించుకుంటుండగా, మరికొందరు చికిత్సను కూడా వాయిదా వేస్తున్న పరిస్థితి ఉంది. ఇది ఇలా ఉండగా ఆగస్టు 2022 నుంచి కొత్త పెన్షన్ల మంజూరు లేకపోవడంతో నాలుగేళ్లుగా ఆసరా పెన్షన్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం కేవలం ఒక కుటుంబంలో వృద్ధాప్య పెన్షన్ పొందుతూ ఇంటి యజమాని చనిపోతే ఆయన స్థానంలో స్పౌజ్ కోట కింద ఆయన భార్యకు మాత్రమే పెన్షన్లు మంజూరు చేసే పరిస్థితి నెలకొన్నది. వితంతువుల జీవన పోరాటం..భర్తను కోల్పోయి ఒంటరిగా కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మహిళల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఉపాధి అవకాశాలు లేకపోవడం, పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, వైద్య అవసరాలు తీర్చలేక అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పింఛన్ వస్తే కొంత భరోసా లభిస్తుందని ఆశించిన ఈ మహిళలకు నాలుగేళ్లుగా ఎదురు చూపులే మిగిలాయి. దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వికలాంగుల కష్టాలకు అంతం ఎప్పుడు?..**

శారీరక వైకల్యం కారణంగా ఉపాధి అవకాశాలు కోల్పోయిన అనేక మంది వికలాంగులు ప్రభుత్వ సహాయంపైనే ఆధారపడుతున్నారు. నిత్యావసరాల ఖర్చులతో పాటు వైద్య అవసరాలు, ప్రయాణ వ్యయాలు కూడా అధికంగా ఉంటున్నాయి.కొత్త పింఛన్ల మంజూరు లేకపోవడంతో కుటుంబ సభ్యులపైనే ఆధారపడాల్సి వస్తోందని పలువురు వికలాంగులు వాపోతున్నారు. ప్రభుత్వం తమ పరిస్థితిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులకు కూడా సమాధానం లేదుపింఛన్ల కోసం రోజూ మండల కార్యాలయాలు, గ్రామ పంచాయతీలకు ప్రజలు వస్తున్నారు. ఎప్పుడు వస్తాయి?మా దరఖాస్తు ఆమోదమైందా?పేరు జాబితాలో ఉందా?అని ప్రశ్నిస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు రాకపోవడంతో క్షేత్రస్థాయి అధికారులు కూడా సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నట్లు తెలుస్తోంది. కొత్త అర్హతలు, పరిశీలన విధానం, మంజూరు ప్రక్రియపై అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడంతో ఫైల్లు ముందుకు సాగడం లేదని సమాచారం.గ్రామాల్లో పెరుగుతున్న అసంతృప్తి...ప్రతి గ్రామంలోనూ కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. అర్హత వయస్సు పూర్తయిన వారు, ఇటీవల భర్తను కోల్పోయిన మహిళలు, కొత్తగా వికలాంగుల జాబితాలో చేరిన వారు ప్రభుత్వం నుంచి సహాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల డిష్యూం.. డిష్యూం..

### మొదటి పేజీ తరువాయి..

చోటుచేసుకుంది. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ను తన పని చేయకుండా వెళ్ళవద్దు అంటూ మండలంలో పనిచేస్తున్న ఒక పంచాయతీ కార్యదర్శి అడ్డుకున్నారు. సీనియర్ అసిస్టెంట్ తన కారు ఎక్కి వెళ్తుండగా మండలంలో గిరిజన తండాలో పనిచేస్తున్న ఒక కార్యదర్శి గారికి అడ్డంగా నిలబడి అడ్డుకోవడంతో సదరు కార్యదర్శిని సీనియర్ అసిస్టెంట్ చెయ్యి చేసుకున్నాడు. దీంతో ఇద్దరు ఉద్యోగుల మధ్య గొడవ తీవ్రంగా జరిగింది. అక్కడే ఉన్న సహ ఉద్యోగులు కొంతమంది గొడవను అడ్డుకున్నారు. ఇదంతా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అందరూ చూస్తుండగానే జరిగింది. మండలంలోని ఒక గిరిజన తండాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి తన సర్వీస్ బుక్ లో మండలంలో తాళ్ల మల్లాపురం గ్రామపంచాయతీకి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ ను, ఎంపీడీవో ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను, లక్ష తండా జాయినింగ్ ఆర్డర్ ను ఎంట్రీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నిసార్లు బ్రతిమిలాడిన, వేడుకున్నప్పటికీ నా సర్వీస్ బుక్ లో ఎంట్రీ చేయకుండా వేధింపులకు గురి చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఆరోపించారు. సర్వీస్ బుక్ లో నమోదు చేసేందుకు లంచం అడిగాడని, ఆ డబ్బులు కూడా ఇస్తానని ఒప్పందం చేసుకున్నానని అయినా నా సర్వీస్ బుక్ లో వివరాలు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్ గరిడేపల్లి నుంచి జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో నా సర్వీస్ బుక్ లో వివరాలు నమోదు చేసి వెళ్లాలని సీనియర్ అసిస్టెంట్ వెళ్తున్న కారును మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కార్యదర్శి అడ్డుకున్నాడు. సర్వీస్ బుక్ లో వివరాలను నమోదు చేయకుండా ఉంటే భవిష్యత్తులో ప్రమోషన్స్ సీనియారిటీ రాదని కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ వెళ్తున్న కారుకు అడ్డంగా నిలబడి వెళ్లనివ్వకుండా చేయడంతో సీనియర్ అసిస్టెంట్ కారు దిగి వచ్చి కార్యదర్శి పై చేయి చేసుకున్నాడు. సహ ఉద్యోగులు అందరూ వారిస్తున్నప్పటికీ గొడవ జరిగింది. కార్యదర్శి పై చేయి చేసుకోవడంతో వివాదం పెద్దదిగా మారింది. ఇద్దరు ఉద్యోగులు కార్యాలయం ఆవరణలోనే కొట్టుకోవడం చూస్తున్న అక్కడ జనం ముక్కున వేలు వేసుకున్నారు. సమస్యను కార్యాలయం లోపల పరిష్కరించుకోవాల్సిన ఇద్దరు ఉద్యోగులు వీధిన పడి కొట్టుకోవడం ఏమిటని అక్కడ ఉన్న జనం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటూ అంతా తెలిసినవారే ఇలా కార్యాలయం ఆవరణలో అందరూ చూస్తుండగానే గొడవకు దిగడం విడ్డూరంగా ఉందని సంఘటన చూసిన జనం అనుకోవడం వినిపించింది. గరిడేపల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇద్దరు ఉద్యోగస్తులు కార్యాలయం ఆవరణలో కొట్టుకోవడం మండలంలో సంచలనంగా మారింది.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

### మొదటి పేజీ తరువాయి..

జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంవత్సరం వేడుకలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని, ఇందుకుగాను పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను సిద్ధం చేయాలని, అలాగే గ్రౌండ్‌లో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు . రాష్ట్ర శాసనమండలి చైర్మన్, పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు మేయర్ ప్రజాప్రతినిధులు ముఖ్యులను రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించాలని, అలాగే ప్రతి ఒక్కరికి ఆహ్వాన పత్రికలు వెళ్లేలా చూడాలని ఆర్డీఓను ఆదేశించారు. శానిటేషన్ తోపాటు, క్లాక్ టవర్, కలెక్టరేట్ వద్ద ముందు రోజు నుండే విద్యుత్ దీపాలతో అలంకరించాలని నల్గొండ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అవతరణ వేడుకలకు సిద్ధం చేయాల్సిందిగా పోలీస్ అధికారులను కోరారు. అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథుల సందేశానికి అవసరమైన నోట్స్ అన్ని శాఖలు సమర్పించినందున సందేశాన్ని తయారు చేయాలని సిపిఒ ను ఆదేశించారు. సీటింగ్ ఏర్పాట్లను గృహ నిర్మాణ శాఖ పీడీ చూడాలని, యాంకర్, పాఠశాల విద్యార్థులచే 2 సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అవార్డుల విధులను జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలని, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధి తెలిపే శకటాలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తూడిఆర్‌డిఒ వీటికి ఇంచార్జిగా వ్యవహరించాలని చెప్పారు. అలాగే వివిధ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, వీటన్నిటిని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సమన్వయం చేయాలని చెప్పారు.

# దశదిన కర్మకు వెళ్తూ...మృత్యు ఒడిలోకి!

## కట్టంగూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం:

## ఇద్దరు మహిళలు మృతి,

## నలుగురికి గాయాలు







**కట్టంగూర్, మే 30 ప్రభాతవార్త,** అది ఒక విషాద కుటుంబంలో పరామర్శకు వెళ్తున్న ప్రయాణం.. కానీ మార్గ మధ్యంలోనే మరో ఘోర విషాదాన్ని మిగిల్చింది. సోదరి దశదిన కర్మకు హాజరయ్యేందుకు కారులో బయలు దేరిన ఇద్దరు మహిళలు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఈ దిగ్భ్రాంతికర సంఘటన నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రం శివారులోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరుకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి లక్ష్మణ స్వామి ఆదివారం హైదరాబాద్‌లో జరగనున్న తన సోదరి దశదిన కర్మలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఆయన తన భార్య, అక్కతో కలిసి గుంటూరు నుంచి హైదరాబాద్‌కు కారులో బయలుదేరారు. వీరి కారు కట్టంగూర్ శివారు ప్రాంతానికి చేరుకోగానే అదుపుతప్పింది. వేగంగా వెళ్లి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టి, అనంతరం అవతలి వైపు (హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు) వెళ్తున్న మరో కారును ఢీకొంటూ జాతీయ రహదారిపై పల్టీలు కొట్టింది.

### ఘటనా స్థలంలోనే ఒకరు.. ఆసుపత్రిలో మరొకరు మృతి..

ఈ ఘోర ప్రమాదంలో లక్ష్మణస్వామి అక్క సలిచిప్పల సుశీల (80) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మణస్వామి భార్య మండూరి యశోదాదేవి (67)ని వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ ఆమె కూడా కన్నుమూశారు. కారు నడుపుతున్న లక్ష్మణస్వామికి స్వల్ప గాయాలవగా, ప్రస్తుతం ఆయన నల్లగొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

### మరో కారులోని ముగ్గురికి తీవ్ర గాయాలు:...

హైదరాబాద్ నుంచి విజయవాడలోని కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్తున్న ఎదుటి కారులోని నలుగురు ప్రయాణికులు కూడా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### స్తంభించిన ట్రాఫిక్..



రెండు కార్లు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో రెండు వాహనాలు పూర్తిగా నుజ్జునుజ య్యాయి. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాల రాకపోకలు సుమారు అరగంట పాటు పూర్తిగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవేపై క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

---

# ఈత సరదా ప్రాణం తీసింది

# నీటి గుంటలో పడి విద్యార్థిని మృతి

కట్టంగూర్, మే 30, ప్రభాతవార్త,





సరదాగా ఈత కొడదామని వెళ్లిన ఓ బాలిక ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందిన విషాద సంఘటన శనివారం కట్టంగూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. ముత్యాలమ్మ గూడెం ఆవాస గ్రామమైన బిల్లంకానిగూడెంలో ఈ ఘటన జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిల్లంకానిగూడెం గ్రామంలో ఆదివారం ఎల్లమ్మ పండుగ జరగనుండడంతో, ఊరిలోని అన్ని ఇళ్లకు బంధుమిత్రులు తరలివచ్చారు. పండుగ వాతావరణం నెలకొన్న తరుణంలో, గ్రామానికి చెందిన వ్యవసాయ దంపతులు ఎలుక శంకర్, కల్పనల కుమార్తె ఎల్క హారిక (13) మరో నలుగురు పిల్లలతో కలిసి మధ్యాహ్నం సమయంలో గ్రామ సమీపంలోని నీటి గుంటలోకి ఈత కొట్టేందుకు వెళ్లింది. ఈత కొడుతున్న క్రమంలో హారిక ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయింది. గమనిం చిన తోటి పిల్లలు వెంటనే పరుగులు తీసి కుటుంబ సభ్యుల కు సమాచారం అందించారు. వారు తక్షణమే నకిరేకల్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. నీటి గుంటలో గాలించి బాలిక మృతదేహాన్ని బయటకు తీశారు. కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు.. మృతి చెందిన హారిక మండల పరిధిలోని చిన్నపురి గ్రామంలో గల చందుపట్ల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఏడో తరగతి పూర్తి చేసింది. వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే శంకర్, కల్పన దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె. కళ్లముందే తిరుగాడిన కూతురు ఈత సరదాకు బలై, శవమై తేలడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పండుగ పూట బాలిక మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. బాలిక మృతదేహాన్ని చూసి గ్రామస్తులంతా రోదించడం అక్కడి వారిని కలిచివేసింది.

---

# కోర్సు, కాలేజీ, ఫ్యాకల్టీని పరిశీలించి

# ఉన్నత విద్యలో చేరాలి

## ప్రధానాచార్యులు, ప్రొఫెసర్ బెల్లి యాదయ్య

**నకిరేకల్, మే 30, ప్రభాతవార్త :** విద్యార్థి విజయానికి అతని ఆసక్తి, ఎంచుకున్న కోర్సు, ఆ కోర్సును నిర్వహిస్తున్న కళాశాల, బోధించే అధ్యాపకులు అనే నాలుగు అంశాలు కీలకమని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, ప్రొఫెసర్ బెల్లి యాదయ్య అన్నారు. నకిరేకల్ మండల పరిసర ప్రాంతాలకు చెందిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన ఉన్నత విద్యా కోర్సులు – అవగాహన సదస్సుకు శాలిగౌరారం మండల విద్యాధికారి సైదులుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సులకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్నప్పటికీ, సామాజిక శాస్త్రాలు, కామర్స్, వొకేషనల్ కోర్సులకు కూడా విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్, డిగ్రీ కోర్సులను పూర్తి అవగాహనతో ఎంపిక చేసుకోవాలని సూచించారు. క్యాంపస్‌తో పాటు కళాశాలలోని అధ్యాపకుల నైపుణ్యం, బోధనా ప్రమాణాలు కూడా ముఖ్యమని తెలిపారు. విద్యను వ్యాపారంగా మార్చిన కొన్ని కళాశాలల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల విద్యాధికారి సైదులు మాట్లాడుతూ ఉన్నత విద్యను నిబద్ధతతో అభ్యసిస్తే ఉన్నత సామాజిక హోదాతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు, ఆకర్షణీయమైన జీతభత్యాలు పొందవచ్చని అన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులను కళాశాల తరఫున ప్రధానాచార్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు ప్రఖ్యాత తెలుగు కవి గుంటూరు శేషేంద్ర శర్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా. ఎం. శ్రీనివాసాచారి, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్, ఆసిఫ్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్, కార్తీక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి మృతి చెందిన శంకర్ మృతదేహం వెలికితీత

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



మూడు రోజుల క్రితం ప్రమాదవశత్తు మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి చెరువులో పడి చనిపోయిన నూకల శంకర్(38) మృతదేహాన్ని శనివారం ఎన్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది వెలికి తీశారు. బుధవారం రాత్రి చేపల వేటకి వెళ్లిన శంకర్ ఆకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులతో అదుపుతప్పి చెరువులో పడినట్లు తోటి మత్స్య కారులు తెలిపారు. మొదట మిస్సింగ్ కేసు నమోదు చేసిన మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య విచారణలో చెరువులో పడినట్లు తెలియగా, ఎన్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది సాయంతో శుక్రవారం నుంచి పోలీసులు గాలింపు చేపట్టారు. శనివారం మృతదేహం లభించగా పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వడదెబ్బతో సుతారి మేస్త్రి మృతి

సూర్యాపేట, మే 30 (ప్రభాత వార్త) :



రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నేపథ్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం ఒకటో వార్డు కు చెందిన సుతారి మేస్త్రి వర్రె రామ్మూర్తి (49) శనివారం ఉదయం వడదెబ్బతో మృతి చెందాడు.గత రెండు మూడు రోజులుగా ఎండకు సుతారి పనిచేసిన ఆయన మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పలువురు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య, వివాహమైన కూతురు ఉంది. యుక్త వయసులో ఉన్న కుమారుడు ఇటీవల రెండు నెలల క్రితమే మృతి చెందడటంతో కుటుంబంలో ఇద్దరు పెద్దదిక్కులు కోల్పోవడంతో బంధువుల రోదనలు పలువురికి కంట నీరు తెప్పించింది.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

శాలిగౌరారం, ప్రభాతవార్త .మే 30,



శాలిగౌరారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామపంచాయతీ కార్య దర్శిగా ఆరేళ్లు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న జిల్లాల రాజేందర్ రెడ్డిని ఆగ్రామ సర్పంచ్ ఇంద్రకంటి సుమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. ఈసందర్భంగా పాలకవర్గం సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల గ్రామ అధికారులు, సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు రాజేందర్ రెడ్డికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. మే 30 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయీభవ ట్రస్ట్ సేవలు అభినందనీయం



కోదాడ, మే 30, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ ఫన్‌స్టార్ శివారెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయీభవ ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది ఉత్తమ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.

చారు గుండ్ల ప్రవీణ రాజశేఖర్ సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయీభవ ట్రస్ట్ ద్వారా అందుతున్న విద్యా సేవలు అద్వితీయమని, ఇవి విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంచేందుకు వ్యక్తిత్వ వికాస పాఠాలు బోధించడంతో పాటు, ఫలితాలు వచ్చాక ఇలా ప్రతిభ అవార్డులతో సత్కరించడం సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, గౌరవ సలహాదారు పైడిమర్రి సత్య బాబు, ఆవోపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరి శ్రీధర్, విజయీభవ ట్రస్ట్ సలహాదారులు వందిరి సత్యనారాయణ, యాదా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వంగవీటి లోకేష్ , కోశాధికారి ఇరుకుల్ల చెన్నకేశవరావు, సభ్యులు వెంపటి వెంకటరమణ, పట్టి నరేందర్, చీదెళ్ల హనుమంతరావు, దేవరశెట్టి శంకర్, మహిళా సభ్యులు ఒరుగంటి రమాదేవి, చిట్టిప్రోలు పద్మావతి, వంకాయల స్వాతి, కొండూరు మాధవి, వంగవీటి సత్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణ కై పోరాటం చేద్దాం.

... కోదాడ, మే 30, ప్రభాతవార్త :



కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల రక్షణ, మత సామరస్య పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన అనే మహత్తర లక్ష్యంతో 1970 మే 30న ఏర్పడిన సిఐటియు దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలో వివిధ ప్రాంతాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 మే 30న ఏర్పడిన సిఐటియు నాటి నుండి నేటి వరకు కేవలం వేతనాల పెంపు నియమాల పరిరక్షణ కోసం మాత్రమే కాకుండా, కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్య పరిచే శక్తిగా ఎదిగిందన్నారు. దేశ రాజకీయాలు, ఆర్థిక విధానాలు, సామాజిక మార్పులపై అవగాహన కలిగి ఉండాలని భావించి కార్మికులలో రాజకీయ చైతన్యం పెంపొందించడంలో సిఐటియు ప్రత్యేక పాత్ర పోషించిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే ప్రైవేటీకరణ, ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కార్పొరేటీకరణకు, ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్స్ వాటి రూల్స్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ విధానాల ద్వారా కార్మిక వర్గాన్ని అసంఘటితంగా మార్చే కుట్రలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం పోరాటాలు సాగిస్తుందని, దేశంలో రాష్ట్రంలో సంఘటిత సంఘటన కార్మికులకు సిఐటియు జెండ అండగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు ఆవిర్భావ రోజు ఒక విజ్ఞాపిక దినం మాత్రమే కాదు అది భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేసే రోజని ఈరోజు ప్రతి కార్మికుడు ఒక ప్రతిజ్ఞ చేయాల్సిన రోజు, కార్మిక వర్గ ఐక్యతను బలోపేతం చేసేందుకు యావత్ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం రామారావు, కొలికపంగు వెంకటేశ్వర్లు, శరభంద రెడ్డి, సిద్దెల రాంబాబు సత్తిరెడ్డి బి శ్రీనివాస్ ఇటికెల శేషయ్య కొండయ్య వెంకన్న లక్ష్మి, తిరపయ్య, బొల్లం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు హై స్కూల్ విద్యా గని

చిలుకూరు మే 30, ప్రభాతవార్త :



చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు విద్య గని అని తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు ( దీజు ) పేర్కొన్నారు, తోటి చిలుకూరు పూర్వ విద్యార్థులు హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, చదువుకునే రోజుల్లో చిలుకూరు హై స్కూల్ ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు, నన్ను ఈ సాయికి నిలబెట్టిన హై స్కూల్ అధ్యాపకులకు, తోటి విద్యార్థులకు ఎంతో రుణపడి ఉంటాను అన్నారు, విద్యార్థి దశ నుండి నన్ను గుర్తించి పూర్వ విద్యార్థులు సత్కరించడం అభినందనీయమన్నారు, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు, నూతనంగా తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక కాబడిన దీజు నీ పూర్వ విద్యార్థులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు, అలసకాని వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఎంఈఓ నరసింహారెడ్డి, పుట్టపాక అంజయ్య, గంగాధర్, పొందూరి రమేష్, కస్తూరి సైదుల్, ఏడుకొండలు, ఎస్. కె సొందు, గరినే శేషగిరిరావు, కన్నం సాహెబ్, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండలంలో గ్రామసభలు

చిలుకూరు మే 30, ప్రభాతవార్త :



చిలుకూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సర్పంచుల అధ్యక్షతన శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం, నరసింహారావు మాట్లాడుతూ వరి పొలాలలో వరి కోసిన తర్వాత అడుగు భాగంలో ఉండే వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల అనేక విధాలుగా రైతులకు నష్టాలు ఉన్నాయని భూమిలోని సేంద్రియ పదార్థాలు భూసారం దెబ్బతింటుందని భూమిలో ఉండే సహజ పోషకాలు వాన పాములు సూక్ష్మజీవులు మిత్ర పురుగులు నశించడం వల్ల సేంద్రియ కర్బనం నత్రజని భూసారం పోటా స్ వంటి ముఖ్య పోషకాలు నశించి నిసారంగా మారుతుంది అన్నారు, ఎవరైనా పంట పొలాలలో నిప్పులు పెడితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు, ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీధర్, ఎస్ ఐ హనుమాన్ నాయక్, వివిధ ఆయా గ్రామాల సర్పంచులు, సెక్రెటరీ లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు



నడిగూడెం, మే 30, ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అడల్ట్ విద్యకు సంబంధించి మండలంలోని అభ్యాసకులకు విద్యను బోధించిన వాలంటీర్లకు శనివారం స్థానికంగా సర్పంచ్ దున్న శ్రీనివాస్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రశంసా పత్రాలను వాలంటీర్లకు అందించారు. అభ్యాసకులకు విద్యను నేర్పించి సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరి పొదుపు పాటింపు చర్యలను చేపట్టాలని ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్, మండల సమాఖ్య అకౌంటెంట్ జ్యోతి, వివో ఏలు, సంఘ బంధం అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలి

మునగాల, మే 30, ప్రభాతవార్త

:ప్రజల హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆర్‌ఐ మంజుల కోరారు. మండల పరిధిలోని బరాకతి గూడెంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి హక్కులను గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు. స్వేచ్ఛ వాతావరణంలో ప్రజలు ఒకరిని ఒకరు గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హక్కులను భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రాజ్యాంగ ప్రకారం సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవింపబడినప్పుడే హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా గురవయ్య ,కార్యదర్శి శ్వేత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిమానా

నడిగూడెం, మే 30, ప్రభాతవార్త



:రైతులు, కూలీలు వరి కొయ్యలకు నిప్పులు పెట్టవద్దని కోరుతూ చెన్నకేశ వపురం గ్రామంలో శనివారం అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గోసుల రాజేష్ మాట్లాడుతూ ఎవరైనా నిప్పులు పెడితే జరిమానా విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరి కొయ్యలకు నిప్పులు పెడుతుండడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని తద్వారా నష్టం జరుగుతుందన్నారు. భూసారం దెబ్బతింటుందన్నారు. ఎన్ని పర్యాయాలు చెప్పినప్పటికీ రైతులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, మే 30, ప్రభాతవార్త:

మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకోట్ల హరీష్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో దాత ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి రూ. 5 వేల రూపాయలను హరీష్ కు శనివారం అందజేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డిని అభినందించారు.

## లక్ష్య సాధనలో దూసుకుపోవాలి

నడిగూడెం, మే 30, ప్రభాతవార్త:



లక్ష్యసాధనలో విద్యార్థులు దూసుకుపోవాలని కోదాడ విజయీభవ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో పాఠశాల, మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన కె. త్రివేణి, వి, యశ్విత, బత్తిని సంజన, వి. భవ్య లను శనివారం ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మేమెంటో లు బహుకరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనలో వెనకడుగు వేయకూడదన్నారు. చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమాజంలో పదిమందికి ఉపయోగపడే విధంగా అందరి ప్రశంసలను అందుకునేలా ఎంచుకున్న లక్ష్యం ఉపయోగపడాలన్నారు. గురుకుల పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అత్యధిక మార్కులను సాధించడం పట్ల బాలికలను అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. చదువు నేర్పిన గురువులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి బాలికలను అభినందిస్తూ చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు పొందాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ సభ్యులు చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, గరిణె శ్రీధర్, సత్యబాబు, సినీ నటుడు శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, మే 30 ప్రభాతవార్త:**
వయోవృద్ధుల సంక్షేమ చట్టాన్ని చట్టప్రకారం వారికి గల హక్కులను తెలియజేసి న్యాయ సేవ సంస్థల ద్వారా న్యాయ సహాయము కొరవచ్చని న్యాయ సహాయ సంస్థ న్యాయవాది యస్. సాయి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యాయ సేవల పథకాల అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాణామ్ వయోవృద్ధుల డేకేర్ కేంద్రంలో శనివారం చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సహాయ సంస్థ న్యాయవాది ఎస్. సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ టోల్ ఫ్రీ నంబర్ 15 వంద నెంబర్ కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొందవచ్చని, రెవెన్యూ డివిజన్ అధికారి చైర్ పర్సన్ గా ఉండి వయోవృద్ధుల ట్రిబ్యునల్ ద్వారా వయోవృద్ధుల కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. జాగృతి పథకం ద్వారా చట్టాలు హక్కులపై అందరినీ జాగృతం చేస్తుందని, ఆశా పథకం ద్వారా బాల్య వివాహం జరగకుండా న్యాయ సేవలు అందించబడతాయని



తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో కేంద్రంలో ఉచిత కంటి ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ సుమంత్ వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల ఆశ్రమ కమిటీ అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే. లింగారెడ్డి, ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి వయోవృద్ధులు పాల్గొన్నారు.

# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**.కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మే 30 ప్రభాతవార్త:**
కిశోర బాలికలు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన "స్నేహ" మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి నరసింహ కూడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదల, వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్ల ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని బాలికలకు సూచించారు. అనంతరం బాలికలు కలెక్టరేట్‌లోని వివిధ శాఖలను సందర్శించి, అక్కడ అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన మాక్ పార్లమెంట్‌లో జిల్లాలోని 23 మండలాల నుంచి 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల 212 మంది కిశోర బాలికలు సభ్యులుగా పాల్గొన్నారు. జక్కలి రూప స్నేహ చంద్ర సభాధ్యక్షురాలిగా వ్యవహరించిన ఈ సమావేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, నాయకత్వ లక్షణాలు, సమాజంలోని పలు కీలక అంశాలపై బాలికలు చర్చించారు. కిశోర బాలికల అభివృద్ధి, బాలికల భద్రత, విద్య, బడి మానేసిన బాలికలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బహిరంగ విద్యా అవకాశాలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ఐరన్ మాత్రల పంపిణీ, శానిటరీ నాప్కిన్ల సరఫరా, రవాణా సౌకర్యాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, "స్నేహ" సంఘాల బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే తమ గ్రామాలు,



పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి ప్రజాప్రతినిధుల తరహాలో వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై తీర్మానాలు చేశారు. ముగిసిన 99 రోజుల వారోత్సవాలు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 25 నుంచి ప్రారంభమైన 99 రోజుల వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త సంఘ భవనాల శంకుస్థాపనలు, సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభోత్సవాలు, రుణ మేళాలు, జీవనోపాధి యూనిట్ల స్థాపన, సామాజిక సమీకరణ కార్యక్రమాలు, ఉపాధి కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి శంకర్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీడ్కోలు సమావేశంలో పోలీసు అధికారులకు ఘన సన్మానం

**భువనగిరి రూరల్ మే 30 ప్రభాతవార్త**
యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ రవి కుమార్, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వర్తిస్తున్నా ఏఎస్ఐ కేశవరెడ్డి లు తమ విధి నిర్వహణను విజయవంతంగా పూర్తి చేసుకొని పోలీస్ సర్వీస్ నుండి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రిటైర్డ్ అధికారులకు తమ నూతన జీవితం ప్రశాంతంగా సాగాలని, ఇన్నాళ్లు మీరు క్రమశిక్షణతో ప్రజల కోసం రాత్రింబవళ్లు శ్రమించి శాంతి భద్రతల పరిరక్షణలో వారు చూపిన ప్రతిభను కొనియాడారు. ఈ వీడ్కోలు సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ అధికారుల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అటెండర్ గా కలమ్మ సేవలు మరువలేనివి

**: ఎంపీడీవో శ్యామ**

**బొమ్మలరామారం మే 30 ప్రభాతవార్త**
: మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా రాపోలు కలమ్మ సేవలు మరువలేనివి ఎంపీడీవో శ్యామల అన్నారు శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న రాపోలు కలమ్మ పదవి విరమణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామల అధ్యక్ష తన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంపీ ఓలు గ్రామ కార్యదర్శులు మాట్లాడుతూ 26 సంవత్సరాలుగా మండల అభివృద్ధి కార్యాలయంలో ఎనలేని



సేవలు చేశారని ప్రజా ప్రతినిధులకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలకు కార్యాలయం అటెండర్ గా సేవలు చేశారని వారు అన్నారు. పదవి విరమణ తర్వాత విశ్రాంతి తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా ఉండాలని వారన్నారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం తరపున కార్యదర్శులు ఆమని ఘనంగా సన్మానించి మేమంటూ అందజేశారు... ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ ఎంపీఓలు శ్రీమాలిని వెంకటేశ్వరరావు. సూపరిడెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి. ఈజీఎస్ సిబ్బంది పంచాయతీరాజ్ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..




## అమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దాసరి పాండు

**భువనగిరి రూరల్ మే 30 ప్రభాతవార్త**
ఆల్ హమాలి వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దాసరి పాండును ఏకగ్రీవంగా తెలిపారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో జనగాం జిల్లా కేంద్రంలోని గ్లోరీ ఫంక్షన్ హాల్లో ఆల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగో మహాసభ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న దాసరి పాండు ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి రైస్ మిల్, గోదాములు, మార్కెట్, గ్రామీణ



హమాలీ, రైల్వే తదితర హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం అని అన్నారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరినీ ఐక్యం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తామని అన్నారు.

## ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి

**ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**

**రామన్నపేట, మే30 ప్రభాతవార్త**
ఈ నెల 31న బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉ రుల సంక్షేమార్థం 12 వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమ ారులకు ఆర్టీసీ బస్సులలో, ట్రైన్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ వారికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేయాలని ..250



గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటిని నిర్మించి ఇవ్వాలని ప్రతినెల 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమ కాలంలో మరణించిన వారి కుటుంబాలను, వికలాంగులైన వారిని గుర్తించి ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇకనైనా కేకే కమిటీతో కాలయాపన చేయకుండా సత్వరమే ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బైక్ దొంగతనం చేసిన 6 కేసుల్లో ఇద్దరు నిందితులకు రెండేళ్ల కఠిన కారాగారాశిక్ష

**మిర్యాలగూడ, మే ప్రభాతవార్త**
30:2025 సంవత్సరంలో మిర్యాలగూడ పట్టణంలో బైక్ దొంగతనం చేసిన ఇద్దరు నిందితులు వేమూరి కృష్ణ అలియాస్ చేకూరి శ్రీకాంత్ చౌదరి, రేఖల శివకుమార్ అలియాస్ శివ హెచ్డిఎఫ్సి బ్యాంకులో సెక్యూరిటీలకు మిర్యాలగూడ ఒకటో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లావణ్య రాణి రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, ప్రతి కేసులో రూ.10,000లు శనివారం జరిమాన విధించినారని మిర్యాలగూడ ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణరావు తెలిపారు.

# నీటిని బ్రతుకనిద్దాం.... భావితరాలకు బ్రతుకునిద్దాం...

## .డిఆర్‌డివో వై.శేఖర్‌రెడ్డి

నాంపల్లి,మే30,ప్రభాతవార్త:

'నీటిని బ్రతుకనిద్దాం...భావితరాలకు బ్రతుకునిద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు నడుం బిగించాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జలసంజయ్ జన్ భాగీదారిఖీ కళాజాత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా చేయకుండా భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు.ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే వివిధ నీటి సంరక్షణ పనులను రైతులు,కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఇంటి పరిధిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని,ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని భద్రపరుచుకోవాలని



ప్రజలకు సూచించారు. భూసార,నీటి సంరక్షణకు రైతులు తమ పొలాల్లో ఉన్న బోర్ల వద్ద బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌లను నిర్మించుకోవాలన్నారు.వ్యవసాయ భూముల్లో వాలుకు అడ్డంగా మట్టి కట్టలు వేసుకోవాలని,అలాగే రైతు పొలాల్లో ఫామ్ పాండ్స్ (పంటకుంటలు) నిర్మించుకోవాలని తెలిపారు.ఉపాధి హామీ కింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నందున ఈ పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు పేర్కొన్నారు.గుట్టల చుట్టూ కందకాలు తవ్వి నీటిని నిల్వ చేయాలని,ఉపాధి హామీతో పనుల్లో భాగంగా చిన్న,సన్నకారు రైతులు పండ్లతోటల పెంపకం చేపట్టాలని,మొక్కలు నాటడానికి గుంతలు తీయడం,మొక్కల కొనుగోలుతో పాటు. వాటి నిర్వహణ కోసం మూడు సంవత్సరాల వరకు ప్రతి నెల ఉపాధి హామీ నిధుల ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.మహిళా సాధికారత కోసం మహిళలు తప్పకుండా పొదుపు అలవాటు చేసుకోవాలని సూచించారు.గ్రామంలో మంజూరైన మహిళా సమాఖ్య (సంఘం) కార్యాలయాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు..ఈ కళాజాత కార్యక్రమంలో కళాకారులు నీటి సంరక్షణ,ఉపాధి హామీ పథకంపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీడీవో పి.వి.ఎస్.ఆర్.కె శర్మ,స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్,ఏపీవో గుంటుక వెంకటేశం,ఈసీ లింగయ్య,కళాజాత బృందం లీడర్ వేముల పుష్ప,పంచాయతీ కార్యదర్శి శ్రీను,టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్,గోపాల్, నాగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ (మేట్) రాజకుమార్,ఉపాధి హామీ కూలీలు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు:ఎంఏవో పద్మజ

మర్రిగూడ, ,మే30,ప్రభాతవార్త:

డీలర్లు అందరూ కూడా నాణ్యమైన విత్తనాలను,ఎరువులను,పురుగుమందులనే రైతులకు అందించాలని,ఎటువంటి అవకతవకలు జరిగినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ఎస్.పద్మజ అన్నారు.శనివారం మునుగోడు మండలంతోపాటు,మునుగోడు,వలివెల గ్రామాలలో డీలర్ల షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు అందరూ ముఖ్యంగా పత్తి,వరి విత్తనాలతో పాటుగా కందులు,పెసర్లు వంటి విత్తనాలు కూడా అమ్మాలని,రైతులు కూడా పత్తి,వరి కాకుండా కందులు,పెసర్లు వంటి ఇతర పంటలను పంట మార్పిడి చేస్తూ పండించడంవల్ల భూమి యొక్క సారం పెరుగుతుందని తెలియజేశారు.రైతులు విత్తనాలను కొనేముందు బిల్లును సరిచూసుకోవాలని,విత్తనాలు,ఎరువులు,పురుగు



మందులు ఏవికొన్న బిల్లును దాచి పెట్టుకోవాలని తెలియచేశారు.గ్రామాలలో తిరుగుతూ విడిగా విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.అలాంటి విత్తనాలు అమ్మిన కొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని,ఎవరైనా అలా అమ్మినచో వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు.సేంద్రియ ఎరువు పేరుతో గ్రామాలలో బండ్ల మీద,ఆటోలమీద వచ్చి పేర్లు రాసుకొని డబ్బులు తీసుకొని వానపాముల ఎరువు , సేంద్రియ ఎరువులని అమ్మే వారిని నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.సేంద్రియ ఎరువు కావాంటే స్వయంగా తయారు చేసుకోవడం ఉత్తమమైన మార్గమని,అంతేగాని ఎవరో తెచ్చి అమ్మితే అలాంటివి కొనుగోలు చేసి మోసపోకూడదని తెలియజేశారు.రైతులు సన్న వడ్లను పండించడంవల్ల ధాన్యపు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్మేటప్పుడు వచ్చే ఇబ్బందుల నుండి కొంతమేర నివారించుకోవచ్చు అని తెలియజేశారు.ముఖ్యంగా బీపీటీ, తెలంగాణ సోనా,కెఎన్ఎమ్ 1638, జై శ్రీరామ్, హెచ్ఎంటి సోనా, వరంగల్ 962, 44, జేజీఎల్ 1798 వంటి రకాలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# చల్లూరు విద్యార్థిని స్రవంతికి ఐఐఐటీ బాసరలో సీటు

రాజాపేట, మే 30 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జి. స్రవంతి ప్రతిష్టాత్మకమైన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఐఐఐటీ బాసర లో సీటు సాధించింది. ఆమె సాధించిన ఈ ఘనత పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత.. ఉపాధ్యాయ బృందం స్రవంతిని అభినందించారు. ఆమె కృషి, పట్టుదల విద్యాపట్ల అంకితభావమే ఈ విజయానికి కారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య విద్యార్థినిని అభినందించడంతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. గ్రామ ఉపసర్పంచ్ ..బొంత సుధాకర్ స్రవంతి సాధించిన విజయాన్ని అభినందిస్తూ, ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా తమ ప్రతిభతో ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని స్రవంతి నిరూపించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ స్రవంతికి అభినందనలు తెలిపారు.



# పెళ్ళికి నిరాకరిస్తున్నాడని యువతి ఆత్మహత్యాయత్నం

నర్సింహులపేట,మే30 ప్రభాతవార్త

పెళ్లికి నిరాకరిస్తున్నాడని మనస్థాపం చెందిన ఓ యువతి చీమల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని మూడుతండాలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని లోక్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడుతండాకు చెందిన ఓ యువతి గత కొన్ని రోజులుగా అదే తండాకు చెందిన ఓ యువకుడు ఇద్దరూ కలిసి ప్రేమించుకుంటున్నారు.ఇటీవల కాలంలో పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చిన యువకుడు కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటాననడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి విషయాన్ని ఎస్సై వెంకన్నకు వివరిస్తుంది.ఎస్సై మా విషయంలో యువకుడిని మందలించడం లేదంటూ పట్టించుకోకుండా ఉంటున్నాడని ఇంటికి వెళ్లిన ఆ యువతి మనస్థాపన చెంది చీమల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడగా వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.




# ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నికైన మేగవత్ చందు నాయక్

మర్రిగూడ,మే30,ప్రభాతవార్త:



సామాజిక సేవలకు ప్రతిఫలంగా గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు మెగావత్ చందు నాయక్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డుతోపాటు ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నికయ్యారు.జూన్ 15న తెలంగాణ సారస్వత పరిషత్ బొగ్గులకుంటలో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో మేగవత్ చందు నాయక్ ఈ అవార్డును అందుకోనున్నట్లు ఈ సందర్భంగా స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ప్రకటన విడుదల చేస్తూ 2017 నుండి 2026 వరకు చందు నాయక్ సామాజిక సేవా చేసిన నేపథ్యంలో వివిధ రంగాల్లో విద్యార్థులకి,దివ్యాంగులకి నిరుపేదలకు ఆయన చేస్తున్న సామాజిక సేవలు గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుతో పాటు ఇంటర్నేషనల్ అవార్డు అందజేస్తున్నట్లు డాక్టర్ రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంతోమంది ముఖ్య అతిథులు హాజరవుతారని,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అవార్డుకు ఎన్నికైన మేగవత్ చందు నాయక్ ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

### .... ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

మర్రిగూడ,మే30,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా సాగుతుందని,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ అన్నారు.శనివారం మర్రిగూడ మండల విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించకుండా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యానికి వారే మొదటి కారణం అవుతున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించకుండా బడిబాట కార్యక్రమం పేరిట ఇంటింటికి తిరిగి పిల్లల్ని చేర్పించమని కోరడం విడ్డూరమన్నారు. ప్రభుత్వానికి నిజంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికే ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# చెరువులో పడి ఒకరు మృతి

మునగాల, మే 30, ప్రభాతవార్త



:చెరువులో పడి ఒకరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నారాయణగూడెం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన కొండ వెంకటేశ్వర్లు (42) వేసవి కావడంతో గ్రామానికి అనుకుని ఉన్నటువంటి చెరువులో చేపలు వేటకు వెళ్లగా ఇసురువల తో చేపలు వేట సమయంలో అకస్మాత్తుగా తాను అందులో చిక్కుకొని పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. చెరువులోనే పెద్ద లోతట్టు కొచ్చర్ల నారాయణ బావి వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ద్విచక్ర వాహనం చెరువు వద్ద ఉండటంతో స్థానికులు గుర్తించి చేపలు పట్టే క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని తెలుపుతున్నారు. మృతుని కి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ధాన్యం కొనుగోళ్లు విజయవంతం..

## సీఎం, మంత్రి, విప్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

## సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్



**చిట్యాల రూరల్, మే 30, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో మండలంలోని అన్ని గ్రామాల కంటే ముందుగానే ధాన్యం కొనుగోలు ప్రక్రియ శనివారం విజయవంతంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో స్థానిక రైతులు, నాయకులతో కలిసి సర్పంచ్ హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అత్యధికంగా వరి పంట పండినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసిందని కొనియాడారు. ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. మండలంలోనే చిన్నకాపర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ అందరికంటే ముందుగా పూర్తికావడం గ్రామ రైతుల సహకారం, ప్రభుత్వ చొరవకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే వేములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాకాల నర్సింహా, రుద్రారపు లక్ష్మణ్ , రొండి నర్సింహా, మాజీ వార్డు సభ్యుడు మెట్టు నాగశంకర్, పార్టీ సీనియర్ నాయకులు బీరం రత్నారెడ్డి, వలిగొండ సోమయ్యా, మెట్టు పరమేష్, పల్లపు ప్రశాంత్, రైతులు మెట్టు వెంకటేశం, రెడ్డిమల్ల నర్సింహా, బెల్లంకొండ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడిగా పల్లపు బుద్ధుడు

**చిట్యాల రూరల్, మే 30, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టీయూవీ) నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు బుద్ధుడు నియమితు లయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ నరాల సత్య నారాయణ శనివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసంద ర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి అమలయ్యే వరకు పోరాడుతానని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని, ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర చైర్మన్, వైస్ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు, సంఘం నాయకులు పల్లపు బుద్ధుడికి అభినందనలు తెలియజేశారు.

# యాభై సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 30**



యాభై సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక సంఘం నార్కట్ పల్లి మండల కమిటీ సమావేశం లింగోటం గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కార్మికులందరికీ వ్యవసాయ కార్మిక పెన్షన్ ఇస్తానని చెప్పి రెండు సంవత్సరాలు దాటిన నేటికీ అతిగతి లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 5న సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనిలో వంద రోజులు పూర్తయిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ అది కూడా అమలుకు నోచుకోలేదని తెలియజేశారు. వ్యవసాయ కార్మికులు రాష్టం లోపల రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వ్యవసాయ పేదల బతుకుల్లో మార్పు వస్తుందని ఆశించిన వారందరికీ భంగపాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిగించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వానాకాలం సీజన్ రాబోతున్న సందర్భంలో వెంటనే వ్యవసాయంలో పెట్టుబడి కోసం రైతులకు రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు జమ చేయాలని అలాగే ఎరువులను విత్తనాలను అందుబాటులో ఉంచాలి ముఖ్యంగా కల్తీ ఎరువులని కల్తీ మందుల్ని నివారించి రైతు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రానున్న కాలంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కూలీలందరికీ కూలిరెట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచే పద్ధతుల్లో కనీస వేతన జీవోను సవరించి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి కూలి రేట్లు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి కనీస వేతన జీవోను సవరించకుండా కూలీలకు తీరని అన్యాయం చేసిందని గత ప్రభుత్వం మాదిరిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలీలకు నష్టం చేయకూడదని కోరారు. కేంద్ర మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు అయిపోయిన వెంటనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందని దాని ఫలితంగా దేశంలోని పేదలందరిపై ఆర్థిక భారం మోపబడింది వెంటనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను రద్దు చేయాలని లేనిచో మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి పేదలంతా కార్మికులంతా చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, సంఘం మండల అధ్యక్షులు చెరుకు పెద్దలు, కార్యదర్శి దండు నాగరాజు, మండల కమిటీ సభ్యులు ఒరుగంటి సత్తయ్య, ఉత్తరపల్లి బ్రహ్మచారి, కల్లూరి నరసింహా, మందుల కృష్ణయ్య, కట్టా రామచంద్రం, దొడ్డి రేణుక, నన్నేసాహెబ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**చిట్యాల, మే 30, ప్రభాతవార్త**



తమ హక్కుల సాధన కోసం కార్మికులందరూ సంఘటితంగా ఉండాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. శనివారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయకపోగా, ఉన్న చట్టాలను మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం ప్రతి కార్మికుడికి వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, జన్నపాల జ్యోతి, జిట్ట నరేష్, ధనలక్ష్మి, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏళ్ల మారయ్య, కార్యదర్శి తిరుపతి, సిలివేరు యాదయ్య, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బద్దుల రమేష్, బొడ్డు బాబురావు, ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, కృష్ణవేణి, శోభ పాల్గొన్నారు.

# కట్టా విమలమ్మ కుటుంబానికి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పరామర్శ

**కట్టంగూర్, మే 30, ప్రభాతవార్త,**

కట్టంగూరు మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన కట్టా వెంకటరెడ్డి మాతృమూర్తి కట్టా విమలమ్మ ఇటీవల స్వర్గస్థులయ్యారు. శనివారం నిర్వహించిన ఆమె దశదిన కర్మ (దినవారాలు) కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విమలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామ ర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి గారితో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్నరాజ్, కట్టంగూరు మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు గుండాల మల్లేష్ గౌడ్, చెరుకు వెంకటాద్రి, యాతాకుల సోమయ్య, చెవుగోని శంకర్, పోలబోయిన వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి శివ, చెరుకు శివ, యాదగిరి, కారింగ్ అశోక్, ఊట్కూరు శ్రీను, ఊట్కూరు రామలింగయ్య తదితరులు హాజరై నివాళులు అర్పించారు.



# తిరుమల కాంప్లెక్స్ వద్ద పాత డ్రైనేజీ సమస్య పరిశీలన

## త్వరలో పరిష్కరిస్తాం సర్పంచ్



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 30** మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో ఉన్న తిరుమల కాంప్లెక్స్ పరిసర ప్రాంతంలో నెలకొన్న పాత డ్రైనేజీ సమస్యను నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి చి. రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి వ్యాపారస్తులతో మాట్లాడి సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు, ప్రజలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట

**చిట్యాల, మే 30, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో సెంటర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వ హించారు. ఇంటింటికి వెళ్లి బడి ఈడుపిల్లలందరినీ అంగన్వాడికి పంపించా లని 3 నుండి 6 సంవత్సరాల పిల్లలు లను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో ఇంగ్లీషు తెలుగు బోధిస్తున్నట్లు తల్లిదండ్రు లకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్లు దాడి అరుణ, అపర్ణ, జ్యోతి, బుజ్జమ్మ, కృష్ణవేణి, శోభారాణి, మమత తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట

**నల్గొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకారం అందిస్తాం**
**నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**
**కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులు**
**మార్కెట్ కమిటీ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు లింకు రోడ్లు**
**మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులు**
**మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్**



**నల్గొండ టౌన్, మే 30, ప్రభాత వార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సాధారణ సమావేశం శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో మేయర్ పాల్గొని మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసే రైతులకు ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు ఎంతో కృషి చేశాయని అన్నారు. రైతుల సమస్యలపై మార్కెట్ కమిటీ పాలక వర్గాలు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. నల్గొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్ల పూర్తి కావచ్చాయని పేర్కొన్నారు. నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ. 1.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ నిధుల ద్వారా గ్రామీణ, మండల ప్రాంతాలకు లింకు రోడ్డు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీ నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను నిలిపివేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. తొలిసారిగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథ రాజు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాడల జానయ్య, గంటెకంపు సైదులు, ఆంజనేయులు, సుంకిరెడ్డి సైదిరెడ్డి, చిట్టిపోలు నాగయ్య, కుక్కడపు శ్రీను, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు




# నల్గొండ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ చట్టం ఉల్లంఘించిన వారిపై కొరడా..

**రూ.7.91 లక్షల జరిమానా**
**ఆహార నియంత్రణ అధికారి వి .జ్యోతిర్మయి**



**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, మే 30** ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం2006 నిబంధనలను ఉల్లంఘించిన వివిధ ఆహార వ్యాపార సంస్థలపై నమోదైన 20 అడ్జుడికేషన్ కేసుల్లో మొత్తం రూ.7,91,000 జరిమానాను నల్గొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ విధించినట్లు అధికారులు తెలిపారు. రిటైల్ దుకాణాలు, హోటళ్లు, కిరాణా షాపులు, తయారీ యూనిట్లు, పాల సేకరణ కేంద్రాలు (మిల్క్ సెంటర్లు), బేకరీలకు చెందిన కేసులను విచారించిన అనంతరం జరిమానాలు విధించారు . జిల్లాలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా ఆహార భద్రతా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆహార వ్యాపారులపై కేసులు నమోదు చేసి, సంబంధిత ఆధారాలను అడ్జుడికేటింగ్ అధికారికి సమర్పించినట్లు వెల్లడించారు. ఈ కేసుల విచారణ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి, నల్గొండ జిల్లా ఆహార భద్రతాధికారి ఎన్. శివశంకర్ రెడ్డి హాజరై కేసుల వివరాలను సమర్పించారు. ఈ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత అని అన్నారు. ఆహార వ్యాపారులు తమ వ్యాపారానికి అనుగుణంగా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందివుండాలని, ఆహార భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# మహిళల సమస్యల పరిష్కారానికి ముందడుగు

**జెండర్ రిసోర్స్ సెంటర్ డి.ఆర్.డి.ఓ పిడి శేఖర్ రెడ్డి.**



**దేవరకొండ, మే 30,ప్రభాత వార్త :** మహిళల సాధికారికతకు కృషి చేయడమే కాకుండా వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలిచేందుకు ప్రభుత్వం జెండర్ రిసోర్స్ సెంటర్లను చేపడుతుందని డి.ఆర్.డి.ఓ పిడి. శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల ప్ర ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి నివేదిక సందర్భంగా డి.ఆర్.డి.ఏ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ప్ )ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం( జెండర్ రిసోర్స్ సెంటర్) ను దేవరకొండ పట్టణంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటు చేసుకుంటున్న పలు ఘటనాలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలత చెందడం మినహా ఎవరికి చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోయి మానసికంగా కుంగి పోతున్నారని తెలిపారు. ఇలాంటి వారందరికీ జెండర్ రిసోర్స్ సెంటర్ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సమాజంలోని స్త్రీలు ఎవరైనా సరే ఈ కేంద్రాన్ని ఆశ్రయించి సాయం పొందవచ్చునని అన్నారు. అన్యాయానికి గురైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యకు పరిష్కారం లభించే విధంగా సహకారం అందిస్తారని వివరించారు. కుటుంబ సమస్యలు, మహిళల హక్కులు, లింగ వివక్ష, గృహహింస, ఆరోగ్యం, పోషకాహారం పై ఉచితంగా న్యాయ, మానసిక సలహాలు అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని తెలిపారు, బాధితులు నేరుగా వచ్చి సేవలు పొందవచ్చునని సూచించారు. అలాగే 72 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. అనంతరం జెండర్ కమిటీ సభ్యులను, మండల సమాఖ్య ఓబీలను, వివో ఏ లను సన్మానించారు. అంతకుముందు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కొండా జబ్బర్ల జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్ , సీఐ వెంకట్ రెడ్డి, సెర్ప్ పీఎం లింగం గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, ఏపీఎం విజయలక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, సిడిపిఓ చంద్రకళ, సీసీలు, జెండర్ కమిటీ సభ్యులు, వివో ఏలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా చీరల పంపిణీ

**దేవరకొండ, మే 30, ప్రభాత వార్త :** మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక మున్సి పాలిటీలో ఘనంగా నిర్వ హించారు. మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక భారం తగ్గించడంతో పాటు వారి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మొదట పట్టణ పరిధి లోని మెప్మా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని అనంతరం ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన 18 సం. లు నిండిన మహిళలకు అందజేయడం జరిగిందని అన్నారు. జూన్ 2 వరకు పట్టణంలోని 20 వార్డులలో కౌంటర్లు ఏర్పాటు చేసి మెప్మా రిసోర్స్ ఎంప్లాయిస్, వార్డు కు కేటాయించిన అధికారుల ద్వారా పంపిణీ చేయబడుతుందని తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుమ్, వార్డు కౌన్సిలర్లు , ఆర్. పి. లు పాల్గొన్నారు.



# దేవరకొండ నూతన ఎమ్మార్వో సంజీవ్‌కు ఘన సన్మానం.

**దేవరకొండ, మే 30, ప్రభాత వార్త :**
దేవరకొండ పట్టణంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాహసిల్దార్ సంజీవ్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మండల రెవెన్యూ ఆఫీసులో శాలువతో సన్మానం చేసి మెమెంటో అందించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పలు రకాలైన భూసమస్యలు, బడుగు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించాలని కోరారు .మీరు రావడం మాకు ఎంతో సంతోషదాయకమైనీ మా సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని మీ సహాయ సహకారాలు కూడా ప్రజల పక్షాన సేవలు చేసే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రెడ్డి కోటేశ్వరరావు, 13 వ వార్డు అధ్యక్షులు పున్న వెంకటేష్ నేత, ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గరిడి విజయ భాస్కర్, బీసీ గ్రాడ్యుయేట్ నాయకులు ఎండి ఖాళీఫ్ ,మూడ్ అంజయ్య, పట్టణ యువజన సంఘం ఉపాధ్యక్షులు భీమగోని శివ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

**తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లపు బుద్ధుడు**



**చిట్యాల రూరల్, మే 30, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మలిదశ తెలంగాణ ఉద్యమ కారుల వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లపు బుద్ధుడు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమ కారులు చేసిన త్యాగాలు, పోరాటాలకు తగిన గుర్తింపు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి గౌరవించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు అభినందనీయమని అన్నారు. అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితర వర్గాలకు న్యాయం జరిగేలా కమిటీ పారదర్శకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టే ఈ నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వానికి శనివారం ఆయన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, మే 30 ప్రభాతవార్త:**

ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత హింస నిర్మమునకు సమాజం కలిసి పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, జోగిని వ్యవస్థ నిర్మూలించేందుకు చేపట్టిన జెండర్ రీసర్చ్ సెంటర్ ఉపయోగంగా ఉంటుందన్నారు. మహిళలు అసమానతకు గురికాకుండా ఉండాలని సూచించారుశ మహిళలకు న్యాయం చేసేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అంతరించిపోతున్న తరుణంలో ప్రభుత్వం ఇలాంటి రిసోర్స్ కేంద్రం ప్రారంభించడం మంచి శుభ పరిణామం అని అన్నారు. జెండర్ కేంద్రంలో పనిచేసే జనరల్ కమిటీ మెంబర్లు ఓపికతో నిష్పక్షిపాతంగా మహిళలకు న్యాయం చేయాలని సూచించారు. ఆడపిల్లకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహాలు చేయడం, బాల్య వివాహాలలో అరికట్టడం, మహిళలపై హింసను ఎదుర్కోవడం, కులమత బేధాలను నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సామాజిక ఏ జెండాలో భాగంగా గృహహింస నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడం,



మద్యపాన నియంత్రణ, మానవ అక్రమ రవాణా నివారణ, మూఢ నమ్మకాల నిర్మూలలపై అవగాహన కల్పించారు. 21 ఏళ్ళు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్ డి ఓ జంగారెడ్డి, డిపిఎం రవీందర్, ఏపీఎం రమణ, ఎఎస్ఐ కరుణాకర్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు తిరుమణి ప్రజావాణి, కార్యదర్శి బాలమణి, ఏపిఎం రచ్చ మీనా, సీసీలు పరశురాం, శ్రీలత, నర్మదా, అకౌంటెంట్ స్వప్న, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు బానోత్ కవిత, పొట్ట సరిత, పొట్ట సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదరహిత పరిశ్రమలే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి భద్రతా ప్రమాణాల అమలుపై కలెక్టర్ కీలక ఆదేశాలు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదరహిత పారిశ్రామిక వాతావరణం కల్పించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు కాలుష్య నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. జిల్లాలోని ప్రమాదకర (హాజర్డస్) పరిశ్రమల భద్రత, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, కాలుష్య నియంత్రణ అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న 33 హాజర్డస్ ఫ్యాక్టరీలు తమ ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్లను తక్షణమే సమర్పించాలని నిర్ణయించారు. పరిశ్రమలు క్రమం తప్పకుండా ఆన్‌సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్స్, ఫైర్ మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్మికుల భద్రతకు సంబంధించిన అన్ని ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కాలుష్య నియంత్రణకు సంబంధించి గాలి, నీరు, శబ్ద కాలుష్యం మరియు దుర్వాసన నియంత్రణ చర్యలను పరిశ్రమలు సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఒక నెల తర్వాత అన్ని పరిశ్రమల యాజమాన్యాలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆ సమావేశంలో ప్రతి పరిశ్రమ అమలు చేస్తున్న కాలుష్య నియంత్రణ చర్యలపై సమగ్ర సమీక్ష చేపట్టనున్నారు. ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశ్రమలను సందర్శించి పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. ఆయా శాఖలు సమర్పించే పరిశీలన నివేదికల ఆధారంగా పరిశ్రమలకు భద్రతా ప్రమాణాలు, కాలుష్య నియంత్రణ పనితీరు విషయంలో ర్యాంకులు కేటాయించనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు. సమీక్షా సమావేశానికి ముందుగా అన్ని పరిశ్రమలు స్వీయ మూల్యాంకన నివేదికలు (సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టులు) సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. పరిశ్రమల యాజమాన్యాలు, ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదరహిత, కాలుష్య రహిత యాదాద్రి భువనగిరి జిల్లాను నిర్మించేందుకు కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమల శాఖల అధికారులు, ఫ్యాక్టరీల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.వి. శ్రీదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, జిల్లాలోని 33 హాజర్డస్ ఫ్యాక్టరీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేడుకలు నిర్వహించే ప్రధాన ప్రాంగణం, జెండా ఆవిష్కరణ స్థలం, పోలీసు పరేడ్ గ్రౌండ్, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి సౌకర్యాలు, భద్రతా చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్న అదనపు కలెక్టర్, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి విభాగం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, కార్యక్రమం సజావుగా సాగేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొని ఏర్పాట్ల పురోగతిని వివరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలోఘనంగానిర్వహించేందుకు అధికారులు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.






# జీవో నెంబర్ 58 ని సవరించాలి

**మిర్యాలగూడ, మే 30. ప్రభాతవార్త:.**



గ్రామ సంఘాల పటిష్టతలో కీలక పాత్ర పోషిస్తున్న వివో ఏల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఐకెపి వివోఓ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేపట్టిన వివో ఏల సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కప్పల లక్ష్మీ,కంటు చంద్రకళలు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు 20 వేల రూపాయలకు కనీస వేతనం పెంచాలని తమను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం వర్తింప చేయాలన్నారు. జీవో నెంబర్ 58 సవరించి అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించి ట్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి బొజ్జ సుహాసిని, జగడం లక్ష్మీపార్వతి, చంద్రకళ, విజయలక్ష్మి, కవిత, లక్ష్మమ్మ, ధైద యశోద తదితరులున్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

**బీబీనగర్, మే 30 . ప్రభాతవార్త:.**



_:మండలంలోని రాఘవాపురం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ ఫోర్ట్, రైస్ మిల్లల యాజమాన్యాలతో మాట్లాడి కొనుగోలును వేగవంతం చేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే వేగంగా సమంత మిలన్లతో మాట్లాడి పంపించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు పంపి మిల్లు వద్దకు వెళ్లి మిల్లర్లతో మాట్లాడి వేగంగా ధాన్యాన్ని సేకరించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు తోర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్, మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, రక్తని మల్లేష్, మేకల మల్లేష్, బుయ్య బసవయ్య, పబ్బతి రవి, రక్తని జంగయ్య తదితరులు ఉన్నారు.

# వీధి కుక్కల దత్తత కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, మే 30 :**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన శనివారం వీధి కుక్కల దత్తత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల ప్రాబల్యాన్ని తగ్గించడమే ఉద్దేశంగా వీధి కుక్కలని దత్తత తీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రస్తుతం ఇంట్లో పెంచుతున్న కుక్క పిల్లలకు తప్పకుండా రేబిస్ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జంతు ప్రేమికులు మీ యొక్క పెంపుడు జంతువులను వీధిలో వదిలి పెట్టకుండా క్రమం తప్పకుండా వాక్సినేషన్ వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజ రమేష్ యాదవ్, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్ ముఖ్య సలహాదారులు నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, కో ఆప్షన్ సభ్యులు వర్గాల శేఖర్ రెడ్డి, చెన్ను రాజేశ్వరి, ఎండి రషీద్, పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

కౌన్సిలర్ అశోక్ నాయక్

మిర్యాలగూడ, మే 30. ప్రభాతవార్త:. మిర్యాలగూడ పట్టణంలో శివారు ప్రాంతమైన ఇందిరమ్మ కాలనీ ఆరవ వార్డుల్లో 3 లే అవుట్ లో మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్రా భివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కౌన్సిలర్ ఆడోత్ అశోక్ నాయక్ అన్నారు. శనివారం వార్డు పరిధిలోని లేఅవుట్ మూడ్లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన త్రాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీలు పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల కల్పన కు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు వార్డు కౌన్సిలర్ అవకాశమిచ్చిన ఈ ప్రాంత ప్రజల సంక్షేమం అభివృద్దే ద్యేయంగా



పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగు నాయక్, ప్రభాకర్,అంజి, కృష్ణ, బిక్షం, లచ్చయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## రంగుండ్ల తండాలో క్రీడాలు ప్రారంభం

తిరుమలగిరి సాగర్ మే 30, ప్రభాతవార్త



: మండలం లోని రంగుండ్ల తండాలో బూడియబాపు (సేవ్య సాధ్) పెద్ద పూజ మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను శనివారం ఘనంగా ప్రారంభించిన సర్పంచ్ అంగోతు గోపాల్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, ఐకమత్యాన్ని బలోపేతం చేసేందుకు మరియు గ్రామ యువత తమ ప్రతిభను చాటుకునే వేదికగా ఈ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు మరియు జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, విద్య మరియు సామాజిక సేవల వైపు అడుగులు వేయాలని సూచించారు. అలాగే టోర్నమెంట్లో పాల్గొంటున్న అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో, నిజాయితీగా మరియు స్నేహపూర్వక వాతావరణంలో పోటీపడి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంగారి మన్య హాలియా మార్కెట్ డైరెక్టర్ అంగోతు పాండు నాయక్ తిరుమలగిరి మండల కాంగ్రెస్ ఎస్ టీ సెల్ అధ్యక్షులు బాలు నాయక్ భద్రుదిన్ నాయక్ బాబురావ్ నాయక్ మరియు ..గ్రామ పెద్దలు, యువకులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొని

## 3న వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ఐజేయు అనుబంధ సంఘం జూన్ 3న నకిరేకల్లో జరిగే నల్గొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్యలు కోరారు. శనివారం స్థానిక ఎన్ఎస్పి అతిథిగృహంలో టీయూడబ్ల్యూజే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, టి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. ప్రభాకర్ రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. మహాసభకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి ఎండి.అస్లాం, సీనియర్ నాయకులు పుప్పాల యాదగిరి, రంగా శ్రీనివాస్, నాగ చారి, బాలాజీరావు, శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి,రామకృష్ణ, అశోక్, వెంకన్న, రాచకొండ రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి

గుర్రంపోడు, మే 30, ప్రభాతవార్త: కనగల్ మండలం ధర్వేశిపురంలో ఊట్కూరు పుల్లారెడ్డి కుమారుడు



హర్షిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, మేకల రఘుపతి రెడ్డి,చారి,విష్ణువర్ధన్ రెడ్డి, మక్క పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిభిరం



. చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేత

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త

నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిభిరం శనివారం తో ముగిసింది. ఆటపాటలతో అట్టహాసంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడారు. వేసవిలో సమయం వృధా చేయకుండా విద్యార్థులు యువతకి నెలరోజులపాటు అల్పాహారంతో కూడిన ఉచిత క్రీడా శిక్షణ కల్పించి 200 మందికి టీషర్ట్స్ పంచడం పట్ల నిర్వాహకులను అభినందనలు తెలిపారు. అనంతరం ఉచిత శిక్షణ కల్పించిన కోచ్ లను సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు ఆడోతు అశోక్ నాయక్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మండల కార్యదర్శుల అధ్యక్షులు నూకల రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, న్యాయవాదులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



బాల బాలికలు ఆత్మరక్షణకు విద్యార్థి దశ నుంచే కరాటే నేర్చుకోవాలని సుమన్ చోట ఖాన్ కరాటే అకాడమీ జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు అన్నారు. సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడా కారులకు శనివారం ఆయన చేతుల మీదుగా బెల్టులు సర్టిఫికెట్ల పంపిణీ చేసి మాట్లాడారు. వేసవి సెలవుల్లో 150 మంది విద్యార్థిని విద్యార్థులు కరాటే శిక్షణ పొంది సర్టిఫికెట్లు అందుకోవడం శుభ సూచకం అన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజర్ సీనియర్ కరాటే మాస్టర్ బండావత్ రామకృష్ణ నాయక్, 4వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 58 ని సవరించాలి

మిర్యాలగూడ, మే 30. ప్రభాతవార్త:.



గ్రామ సంఘాల పటిష్టతలో కీలక పాత్ర పోషిస్తున్న వివో ఏల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఐకెపి వివోఓ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేపట్టిన వివో ఏల సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కప్పల లక్ష్మీ,కంటు చంద్రకళలు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు 20 వేల రూపాయలకు కనీస వేతనం పెంచాలని తమను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం వర్తింప చేయాలన్నారు. జీవో నెంబర్ 58 సవరించి అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించి ట్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి బొజ్జ సుహాసిని, జగడం లక్ష్మీపార్వతి, చంద్రకళ, విజయలక్ష్మి, కవిత, లక్ష్మమ్మ, ధైద యశోద తదితరులున్నారు.

## వివో ఏల బిక్షాటన చేస్తూ నిరసన

13వ రోజుకు చేరిన వివో ఏల సమ్మె

ఆత్మకూరు ఎం మే 30 ప్రభాతవార్త

ఆత్మకూర్ ఎం మండలంలో తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట చేరిన అనంతరం భిక్షాటన శనివారం నాడు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివోఏ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు మొలుగురు శిరీష మాట్లాడుతూ కల్పించాలని తక్షణమే న్యాయమైన డిమాండ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వివో ఏ జేఏసీ నాయకులు తవిటి స్వప్న, తుమ్మల సరిత, నిర్మల ,సుచరిత, ఉప్పల విజయ, నాగభూషణం, కొరకప్పుల సుధాకర్, శ్రీనివాస్ ,లక్ష్మణ్ ,శ్యామల, ఉపేంద్ర ,తదితరులు పాల్గొన్నారు






# పెట్రోల్ ,డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా బీర్ల సైకిల్ యాత్ర

**తుర్కపల్లి, మే 30 ప్రభాతవార్త**

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణం నుండి తుర్కపల్లి మండల కేంద్రం వరకు పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్రను చేపట్టారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారాన్ని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం నుండి తుర్కపల్లి మండలం దత్తాయపల్లి, వెంకటాపురం గ్రామాల మీదుగా తుర్కపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు అధికంగా ఉండటం లారీల సమస్య రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని జూన్ రెండవ తేదీ వరకు ఏ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కనిపిస్తే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యం



గోదాములకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. అమాలీ కార్మికులను ఇతర ప్రాంతాల నుండి తుర్కపల్లి మండలానికి తరలించి దాన్యం లోడింగ్ పనులు ఇగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వెంకటాపురం గ్రామ సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ కు నాలుగు నుండి ఐదు చోట్ల లీకేజీలు ఉన్న విషయాన్ని గుర్తించారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కతో ఫోన్లో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు .ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వృధా అవుతున్న నీటిని అరికట్టేందుకు వెంటనే మరమ్మత్తు పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీచేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ప్రజలు తమ గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్రికరణ పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు జేరిపోతుల కరుణాకర్, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ ,సోమల వెంకటేశం, గుగులోతు ధూప్సింగు నాయక్ ,భూక్య రాజారాం నాయక్ ,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, నాయకులు దేవరుప్పల ఐలయ్య ,ధనావత్ భాస్కర్ నాయక్, దొమ్మాట బాబు, బానోతు వీరన్న నాయక్ ,బోరెడ్డి మహిపాల్ రెడ్డి,దొనికెన వెంకటేష్ యాదవ్, గడ్డమీది నిఖిల్ గౌడ్, ఎరుకల వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్ , అరిగె మైపాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన

**తుర్కపల్లి ,మే 30 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు యుద్ధాల ప్రభావంతో పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరిగిన విషయం ప్రజలకు తెలుసునని అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో ఇంధన ధరలను పరిశీలించి



తెలంగాణ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించి వ్యాట్ తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం పైన చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. కేవలం ప్రచార కార్యక్రమాలు, రీల్స్ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్ ,జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్ ,గుండెబోయిన మల్లేశం, చిలుకూరి రమేష్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు వేగవంతం చేయాలి

**ఆలేరు, మే 30 (ప్రభాతవార్త):**

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి భద్రతా చర్యలను వేగవంతం చేయాలని డి ఎస్ పి శ్రీనివాస్ నాయుడు అన్నారు.శనివారం ఆలేరు పట్టణంలోని రఘునాథపురం రోడ్డు నుంచి మంతపురి రోడ్డు వైపు వెళ్లే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు సంబంధించి అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోలీసు శాఖ అధికారులు ఆర్అండ్‌బీ శాఖ, మున్సిపాలిటీ అధికారులకు



తమ శాఖల పరిధిలో వెంటనే చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సూచనలు చేశామని,రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ చర్యలు చేపట్టడం, రిఫ్లెక్టర్లు, రోడ్డు మార్కింగ్‌లు, దిశా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలను తక్షణమే అమలు చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు పేర్కొన్నారు.ఈ పరిశీలనలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ డీసీపీ ఎం. ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి జిల్లా ట్రాఫిక్ సీఐ వై. ఎలగొండ కృష్ణ, ట్రాఫిక్ ఎస్సై, ఎస్సై వినయ్ కుమార్, ఆర్అండ్‌బీ ఏఈ, మున్సిపల్ మేనేజర్ బి. జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**ఆలేరు, మే 30 (ప్రభాతవార్త):**

కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, అర్హులైన పేదలు ఇంటి స్థలాల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు, భూపోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. పేదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలు స్పందించి తక్షణమే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కూడా పేదల సమస్యలను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆశించిన పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కొలనుపాక గ్రామంలోని పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షుడు పోతు ప్రవీణ్, సీపీఐ మండల కార్యదర్శి చొడబోయిన కనకయ్య, నాయకులు యాట ఉపేందర్, కందుల మధు, శంకర్, చందు, సంపత్, భవాని, యాదమ్మ, బిక్షపతి పాల్గొన్నారు.

## మోటర్ పంప్ సెట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, మే 30 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో పోచమ్మ గుడి వద్ద గల బోరు కు బిగించిన మోటర్ పంప్ సెట్ ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, సర్పంచ్ సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు సభ్యులు పిడుగు కావ్య కరుణాకర్, తోడేటి సత్యనారాయణ, తిరుమని నరేష్, సొల్లేటి రాజు, గ్రామస్తులు గోనె మధు, తోడేటి శ్రీరాములు, ఆనందచారి, పిడుగు శ్రీను, పిడుగు కిష్టయ్య, వెంకటేష్ ,మేకల సుధాకర్ పాల్గొన్నారు

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి ,మే 30 ప్రభాతవార్త**

వాసాలమర్రి గ్రామానికి చెందిన చిన్నూరి భాను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబానికి 5000 రూపాయలు, గోర్ల లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు శనివారం అందజేశారు.

## రాష్ట్రం లో పాలన గాడి తప్పింది



**యాదగిరిగుట్ట మే 30, (ప్రభాత వార్త ):**

తెలంగాణలో కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని, రాష్ట్రంలో ని రైతులను, వృద్ధులను, నిరుద్యోగులను పట్టించుకునే నాదుడే లేకుండా పోయాడని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వేముల అశోక్ తెలిపారు. విలేకరుల తో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడి తప్పిపోయింది రైతులను పట్టించు కునే నాథుడు లేకుండా పోయాడని అన్నారు.గత రెండు నెలలుగా వృద్ధులు పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్భాలు పలికినటువంటి విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు పర్యటన చేసేంతవరకు వడ్లను కొనే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదని ఎక్కడ కుప్పలు అక్కడే ఉన్నాయని అన్నదాతలు హరిగోస పడుతున్నార న్నారు. లారీలలో కనీసం వడ్లు తరలించే పరిస్థితి కూడా లేదని,మంత్రులు సీఎం ఎవరు కుమ్ములాటలు వాళ్లకు ఉన్నాయన్నారు. రైతుల కష్టాలు వాళ్లకు హాస్యాస్పదంగా అనిపిస్తుం దన్నారు. రైతులను హేళన చేసి అవమానిస్తు న్నారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఇంస్టాగ్రామ్ లో రీల్స్ కె పరిమితం అవుతున్నారని , వరంగల్ డిక్లరేషన్ ఎక్కడ పోయిందని ఎద్దేవా చేశారు. ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారని ఎంత మంది కౌలు రైతులకు డబ్బులు ఇచ్చారు...? అని ప్రశ్నించారు.ఇంత దరిద్రమైన ప్రభుత్వం ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వమే అన్ని ఇస్తున్న కూడా కనీసం వాటిని ఎలా వినియోగించుకోవాలో తెలియని దద్దమ్మలు ఈ రాష్ట్రం ప్రభుత్వం లో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. .ఈ కార్యక్రమంలో ,సీనియర్ నాయకులు కర్రె ప్రవీణ్ అశోక్ గౌడ్, గుంటు పల్లి మహేశ్వరి సత్యం కాదూరి అచ్చయ్య,కొప్పుల యాదిరెడ్డి, రచ్చ శ్రీనివాస్ , మహేష్ గౌడ్, గోపగాని ప్రసాద్ ,పట్టణ కార్యదర్శి దొమ్మట ప్రభాకర్ ,ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ ,పలువులసురేష్,దావేపల్లి రాజు ,లెంకల పల్లి శ్రీనివాస్ ,బోనగిరి శ్యాంసుందర్, బందారి మల్లేష్ ,ఆరుట్ల స్వాతి , నంగునూరి బాలరాజు, దొమ్మాట నరేష్, మిరియాల కృష్ణ ,దొంత భరత్ ,బండి మహేష్ ,జోగు మహేష్ ,గౌటి పోచయ్య, గోపాల అంజలి ,పంజాల గోవర్ధన్, కూరెళ్ల బాల చారి ,ఆకుల దేవేందర్, అజ్మీరా కిషన్ నాయక్ ,సుదగాని శివ, కర్ర లక్ష్మయ్య ,రాపోలు నవీన్ ,కాలూరి విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చకుండా, పర్యావరణాన్ని కాపాడాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట రూరల్ మే30, (ప్రభాతవార్త )**

రైతులు వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం అయన సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టొద్దని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కొత్తపల్లి .నరసింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొ న్నారు.అనంతరం జిల్లా ఎస్పీ కొత్తపల్లి



.నరసింహ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని చెప్పారు . ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ బాలకృష్ణ, ఎస్ ఐ ఎన్.బాలు నాయక్,ఎడిఎ జ్ఞానేశ్వరి, ఎ ఓ కృష్ణ సందీప్, సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి ఎంపీవో లింగా రెడ్డి ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజికరాజకీయ పోరులో యాదవులు అగ్రగామిగా ఉండాలి

**సూర్యాపేట, మే 31 (ప్రభాతవార్త):**

శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేటలో 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన కెరీర్ గైడెన్స్, ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ఐక్యమై రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సామాజికరాజకీయ పోరులో యాదవులు అగ్రగామిగా నిలిచి బీసీల రాజ్య స్థాపనకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు సముచిత అవకాశాలు లభించాలంటే అధికారంలో భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.అనంతరం 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సైదులు యాదవ్, లింగమంతుల స్వామి, ట్రస్ట్ చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుంకరబోయిన రాజు యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, వజ్జె వీరన్న యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ శీలం సైదులు, గొడ్డెటి సైదులు, మట్టపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## 40 వేల విలువగల వరిగడ్డి వాము దగ్ధం

**తుంగతుర్తి . మే 30. ప్రభాతవార్త**



బలంగా వీచిన ఈదురు గాలులకు స్తంభం పైన ఉన్న కరెంటు వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెల్లరేగడంతో వరిగడ్డి మోపులు దగ్ధమైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది, మండల కేంద్రానికి చెందిన షేక్ మీరా సాబ్ ఇటీవల తనకున్న నాలుగు ఎకరాల లో వరి సాగు చేశాడు, వరి కోసినానంతరము వరిగడ్డిమోపులను తన వ్యవసాయ క్షేత్రంలో మోపులుగా కట్టి నిలువ చేశాడు శనివారం సాయంత్రం బలంగా వీచిన గాలులకు కరెంటు స్తంభం పై ఉన్న తీగలు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న వరిగడ్డి వాముకు వ్యాపించడంతో మంటలు చెలరేగాయి దీంతో వరిగడ్డి వాము పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది . తనకు 40 వేల రూపాయల విలువ గల వరిగడ్డి దగ్ధమైందని బాధితుడు వాపోయాడు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ మల్లె పాక సాయి బాబా కోరుతున్నారు

## వరి కొయ్యలను కాల్చడం సరైనది కాదు

**నేల సంరక్షణే రైతు భవిష్యత్తు సర్పంచ్. బీరవోలు వెంకటకృష్ణారెడ్డి**

**సూర్యాపేట రూరల్, మే 30 (ప్రభాతవార్త )**



రైతులు వరి కొయ్యలను కాల్చడం సరైంది కాదని, రక్షనే రైతు భవిష్యత్ అని సర్పంచ్ బీరవోలు వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంట కోసిన తర్వాత పొలాల్లో మిగిలిన వరి కోయాలను తలగబెట్టడం రైతులు సులభమైనమార్గమని భావిస్తున్నప్పటికీ దీనివల్ల కలిగే నష్టం చాలా తీవ్రమైందని ఆయన అన్నారు. కొయ్యల దహనం వల్ల నేలలో సహజంగా ఉండే సుఖమజీవులు వానపాములు వంటి పంటలకు మేలు చేసే అనేక జీవులు నశించిపోతాయని దీనివల్ల రైతుకు నేల సారవంతం తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడిపై ప్రభావం పడుతుందని తెలిపారు. కొయ్యలు కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు నాశనమవడం కాకుండా గాలిలో కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కూడా జరుగుతుందని అంతేకాకుండా పొగ కారణంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సలహాలు సూచనలను పాటించి సేంద్రియ పద్ధతులలో వ్యవసాయాన్ని చేసుకొని మంచి దిగుబడులు పొందేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భూమిని ఆరోగ్యంగా ఉంచితేనే రాబోయే తరాల కూడా మంచి దిగుబడులు సాధ్యమవుతాయని ప్రకృతిని కాపాడితేనే వ్యవసాయం నిలబడుతుందని వ్యవసాయ నిలబడితేనే రైతు కుటుంబాలు అభిరుచింతయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్ర పరమేష్, కందుల కుశలవ రెడ్డి,కందుల అశోక్ రెడ్డి, ఉగ్గం రమేష్, సంపతి సత్తయ్య, పల్స బిక్షపతి, చల్లా సతీష్ రెడ్డి, తప్పెట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



## మూడవ డిస్కం రైతు మెడకు ఉరితాడు

**బడుగుల లింగయ్య యాదవ్.**



**సూర్యాపేట, మే 30 (ప్రభాత వార్త)**

: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మూడవ డిస్కం ఏర్పాటు రైతుల ప్రయోజనాలకు విరుద్ధమని, దీనిని బీఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.సూర్యాపేటలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మూడవ డిస్కం పేరుతో రైతుల మోటార్లకు మీటర్లు అమర్చి ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని, కేంద్రం నుంచి ఒత్తిడి వచ్చినా రైతుల మోటార్లకు మీటర్లు పెట్టలేదని గుర్తు చేశారు.ఇప్పటికే డిస్కంలపై భారీ అప్పులు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లో కొత్త డిస్కం ఏర్పాటు చేయడం వల్ల రైతులపై అదనపు భారం పడే ప్రమాదం ఉందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదంటూ చేసిన వ్యాఖ్యలు రైతులను ఆగ్రహానికి గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొని కొత్త ఓటర్ల నమోదుతో పాటు దొంగ ఓట్ల తొలగింపుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు ఉప్పల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన కానిస్టేబుల్ గోపాలరావుకు ఘన సన్మానం

**సూర్యాపేట, మే 30 ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన హుజూర్‌నగర్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గోపాలరావు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పోలీసు అధికారి నరసింహ గారు ఉద్యోగ విరమణ పొందిన గోపాలరావును వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడుపుతూ సమాజ సేవలోనూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనేది వయస్సుకే గానీ మనసుకు కాదని, ఆసక్తి ఉన్న రంగాల్లో మరింత కృషి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు.సహచరులు, అధికారులు మాట్లాడుతూ గోపాలరావు విధుల నిర్వహణలో అంకితభావం, బాధ్యతతో పనిచేసేవారని, అందరితో సత్సంబంధాలు కొనసాగించేవారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సంక్షేమ ఉప ఇన్‌స్పెక్టర్ సాయిరాం, కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం, మజ్జిగ పంపిణీ

కట్టంగూర్, మే 30, ప్రభాతవార్త



, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రేపాల మదన్ మోహన్ విజయలక్ష్మి రేపాల దంపతుల 47వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కట్టంగూర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం కట్టంగూరు స్థానిక సంతలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ చేతుల మీదుగా ఈ అన్నదాన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపు 250 మందికి పైగా స్థానిక ప్రజలు, బాటసారులు హాజరై తృప్తిగా భోజనం చేశారు. అనంతరం, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈదులూరు రోడ్డులో సాయంత్రం వేళ బాటసారులకు, ప్రయాణికులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, క్లబ్ అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, ట్రెజరర్ పోగుల రాములు, వైస్ ప్రెసిడెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు, కట్టంగూర్ పిఎసిఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు బొడ్డుపల్లి వెంకన్న, మంగదుడ్ల శ్రీనివాస్, రాపోలు వెంకటేశ్వర్లు, ఐతగోని లక్ష్మీ నారాయణగౌడ్, గోశిక ఉమాపతి, ఆకుల సోమేశ్వర్, మాధగోని రామకృష్ణ, శ్రీపాద నంద కుమార్, శ్రీపాద రామకృష్ణ, జెల్లా అశోక్ పాల్గొన్నారు

## కట్టంగూర్‌లో ఉచిత డయాబెటిస్ పరీక్షల శిబిరం




కట్టంగూర్, మే 30, ప్రభాతవార్త,

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో శనివారం కట్టంగూరులో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్, పిఎంజెఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్ విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని ఈ డయాబెటిస్ పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు వంద మంది గ్రామీణ ప్రజలకు ఉచితంగా డయాబెటిస్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు అయితగోని లక్ష్మీనారాయణ, మంగదుడ్ల శ్రీనివాస్, గోశిక ఉమాపతి, రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీపాద రామకృష్ణ చారి పాల్గొన్నారు. అలాగే శిబిరంలో వైద్య సేవలు అందించిన గ్రామీణ వైద్యులు చిత్రం నరసింహ, చిట్టిప్రోలు మురళి, ఆకుల సోమేశ్వర్, జెల్లా అశోక్, బొడ్డుపల్లి వెంకన్న, సోమగాని రామకృష్ణ, చిత్తలూరు లక్ష్మీకాంత్ గౌడ్, ఎరుకల రామచంద్రు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో బేటి పడావో ప్రచార కార్యక్రమం

ఆత్మకూరు ఎం మే 30 ప్రభాతవార్త

ఆత్మకూరు ఎం మండలంలో పల్లెల గ్రామం లో భేటీ బచావో బేటి పడావో ప్రచార కార్యక్రమం జిల్లా కలెక్టర్ శిశు సంక్షేమ మహిళ సాధికారిక కేంద్రం సంయుక్త నిర్వహణలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత బాలల బాలికల రక్షణ విద్య వ్యాప్తి ప్రత్యేక అవగాహన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెర్ల సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాలుగా ఆదుకుంటావని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ మేడి మాధవి కళాకారుల లీడర్ ఎర్రచరణ్, రాజశేఖర్, కృష్ణ ,కిట్టు, పరంజ్యోతి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు వెన్నుపోటుగా ఉన్నది వరి మద్దతు ధర

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్

ఆత్మకూరు ఎం మే 30 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వరి మద్దతు ధరను తక్షణమే ఉపసంహరించుకొని 3500 ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధరల పత్రాలను దగ్ధం చేశారు .తెలంగాణలో ఒక కోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండిస్తే కేంద్ర ప్రభుత్వం కేవలం 53 లక్షల మాత్రమే కొనుగోలు చేస్తామన్నడు ప్రైవేటు దళారి దోపిడీ ప్రోత్సహించే విధానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ఫర్టిలైజర్ల ధరలు పెంచి మరోవైపు నామమాత్రం మద్దతు ధర లేకుండా చేయడం దారుణమని ఆరోపించారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రచ్చ గోవర్ధన్, వేముల భిక్షం, రాచమల్ల సత్తయ్య ,మజ్జిగ రామ నర్సయ్య ,జి స్వామి, బి మల్లయ్య, రాములమ్మ, తవిటి లక్ష్మమ్మ ,కందడి సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ కి ఎంపికైన నాగార్జున విద్యార్థిని

నూతనకల్ .. మే 30 ప్రభాతవార్త..



మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని నోముల నివేదిత శనివారం విడుదల చేసిన త్రిబుల్ ఐటీ ఫలితాల్లో మహబూబా నగర్ త్రిబుల్ ఐటీ లో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసించి త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం గర్వ కారణమని త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థిని అభినందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .




## న్యాయవాదులే సమాజానికి మార్గదర్శులుప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



:రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే న్యాయవాదులే సమాజానికి మార్గదర్శులని రాష్ట్ర పోలీసు కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు డా. వర్రె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన చలకాని వెంకట్ యాదవ్ విజయోత్సవ సభ భువనగిరిలో ఘనంగా నిర్వహించబడింది. భువనగిరి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డా. వర్రె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ పటిష్ఠంగా ఉండాలని, న్యాయవ్యవస్థ బలోపేతానికి న్యాయవాద వృత్తి విలువలు మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, వృత్తి గౌరవం, న్యాయ విద్యా ప్రమాణాల పెంపులో బార్ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.సభలో మాట్లాడిన చలకాని వెంకట్ యాదవ్ యువ న్యాయవాదుల సంక్షేమం, వృత్తిభివృద్ధి, న్యాయ విద్యా ప్రమాణాల పెంపు, న్యాయవాదుల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చిన న్యాయవాదులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన ఒక్కరిదికాదని, న్యాయవాద సమాజం సాధించిన విజయమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు కె. ఆనంద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అయోధ్య యాదవ్, సోమనబోయిన నర్సింహ యాదవ్, శెట్టి బాలయ్య, సింగనబోయిన మల్లేశం, టోపకూరి యాదయ్య, వెంకటస్వామి, వీరస్వామి, మంటిపల్లి సతీష్, శెట్టి రాము తదితరులు పాల్గొని చలకాని వెంకట్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

నిడమనూరు ప్రభాతవార్త మే 30



నిడమనూరు మండలంలోని సురే పల్లి గ్రామంలో శనివారం వివిధ శాఖల ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి హక్కులను గౌరవిస్తూ సమాజ అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడాలి అన్నారు మానవ హక్కుల ప్రాధాన్యత వాటి ప్రాధాన్యతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. డి. విజయ్ కుమార్ ఆర్ ఐ ఈశ్వర్, గ్రామ సర్పంచ్ సుగుణ సైదులు, జానపాడు సైదులు, సెక్రటరీ సత్యనారాయణ, జిపిఓ సైదులు, అనంత రాములు, కొండేటి శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చడం వల్ల తీవ్ర నష్టాలు

పాలకీడు, మే,30, ప్రభాతవార్త

పాలకీడు మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీ మాట్లాడుతూ మీరు ప్రస్తుతం వరి పంట కోసిన తరువాత వరి కొయ కాలు మరియు ఇతర పంట వ్యర్థాలు కాల్చి వేసి మీ భూములను పంట సాగుకు పనికిరాకుండా చేసుకుంటూ మీ వ్యవసాయాన్ని పాడు చేసుకుంటున్నారు.ఇట్లా కాల్చడం వల్ల నేల లో గల కోటానుకోట్ల అన్ని రకాల సూక్ష్మ జీవులు మరియు ఇతర జీవరాశులు చనిపోయి భూమి నిర్వీర్యమైపోయి, పంటల సాగుకు పనికి రాకుండా నిస్సారం అవుతుంది. ఇలా సూక్ష్మ జీవులు మరియు ఇతర జీవరాసులు చనిపోవడం వ ల్ల మనం ఎన్ని రకాల ఎరువులు బస్తాలు బస్తాలు కుమ్మరించిన వేసిన మొక్కకు తీసుకోలేదు. ఎందుకంటే ఈ సూక్ష్మ జీవులు మన వేసిన యూరియా, డి. ఏ.పి, పోటాష్ మరియు ఇతర ఎరువులను మొక్కకు గ్రహించే రూపం లోకి మార్చుతాయి. మనం ఇలా వరి కొయ కాలు మరియు ఇతర పంట వ్యర్థాలు కాల్చడం వల్ల ఇవి అన్ని చనిపోతాయి, అప్పుడు పంట భూములన్ని కాలక్రమంగా పంటల సాగుకు పనికి రాకుండా పోతాయి పాలకీడు గ్రామ సర్పంచ్ పల్లి సుజాత మాట్లాడుతూ మరి కొయ కాలు ఇతర ఇతర పంటల వ్యర్థాలు అవి మంచి సేంద్రియ పదార్థాలు, సూక్ష్మ జీవుల వృద్ధి కు ఇవి మంచి ఆహారం, భూమిలో సేంద్రీయ కర్బనం పెరగాలంటే వీటిని భూమిలో తప్పక కలిసి పోయేటట్లు చూడాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదు.పశువుల ఎరువులు, సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి వాడడం ఇతర పద్ధతులు చాలా మంది రైతులు మర్చి పోయారు దానికి తోడు ఈ కాల్చి వేసి చెడ్డ పని అలవాటు చేసుకొన్నారు. బి కళ్యాణ్ చక్రవర్తి మండల వ్యవసాయ అధికారి పాలకీడు మాట్లాడుతూదానికితోడు ఈ వరి కొయ కాలును మరియు ఇతర పంటల వ్యర్థాలను కూడా కాల్చివేసి పెద్ద పొరపాటు చేస్తున్నారు. మనం కూర్చున్న కొమ్మును మనమే నరుకుంటున్నాం. పంటలు పండక పోవడానికి కారణం, భూమిలోని సూక్ష్మజీవులు



చనిపోవడమే. కావున రైతు సోదరులందరూ వరి కొయకాలు కాల్చకుండా, పడ్డి మల్లర్, రోటావాటర్ మొదలగు అనే ట్రాక్టర్ ద్వారా నడిచే యంత్రాన్ని కోసిన వరి పొలంలో నడిపినప్పుడు, వరి కొయ్యకాళ్ళు చిన్నచిన్న ముక్కలుగా మారి భూమిలో కలిసిపోతాయి, తరువాత ఆ పొలం సూపర్ పాస్పేట్ లేదా పశువుల మూత్రం లేదా వేస్ట్ డికంపోజర్ ఏదో ఒకటి మీ వీలును బట్టి చల్లి నీరు పెట్టి నేల లో కలియ దున్నితే, ఆ భూమి మంచి సేంద్రియ పదార్థాలతో కూడిన సారవంతమైన పొలం గా తయారు అవుతుంది. తద్వారా యూరియా వాడకము సగానికి సగం తగ్గిపోతుంది. భాస్వరం వాడకం పూర్తిగా తగ్గిపోతుంది. నేలలో కర్బన శాతం పెరగడం వల్ల అన్ని సూక్ష్మ పోషక పదార్థాలు మొక్క కు అందుతాయి. పంట రోగ నిరోధక శక్తి పెంపొందించుకుని అన్నిరకాల చీడపీడలు తట్టుకొని ఆరోగ్యంగా పెరుగుతుంది. తక్కువ సాగు ఖర్చుతో ఎక్కువ నాణ్యమైన దిగుబడికి పొందుతారు. రైతులందరూ మీ వ్యవసాయాన్ని పాడు కాకుండా ఉండాలంటే పై సూచనలు తప్పక పాటించ వలసిందిగా మనవి చేస్తున్నాం. కన్నతల్లి లాంటి నీ నేలతల్లిని కాల్చకు అప్పుడే పొందుతావు అధిక దిగుబడులు. ఈ కార్యక్రమంలో పై శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ పంచాయతి సెక్రటరీ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

హుజూర్ నగర్ రూరల్, మే 30, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన నూకపంగు వెంకులు అనారోగ్య కారణంతో ఇటీవల మరణించారు.శనివారం వెంకులు కుటుంబ సభ్యులను గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకులు దశదిన కర్మలో భాగంగా వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు 50 కేజీల బియ్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముక్ 2వేలు, మాడుగుల చంద్రశేఖర్ వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య , మాజీ దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య , యరగాని మట్టపల్లి, తోట వీరబాబు , మండవ ఉపేందర్ , మట్టపల్లి,బత్తిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి, మే 30, ప్రభాతవార్త :




ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించి బలోపేతం చేస్తున్న అంగన్వాడి కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గానుగబండ అంగన్వాడి టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. మండలంలోని గానుగబండ గ్రామంలో శనివారం అంగన్వాడి ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించడం ద్వారా అనేక రకాల ప్రయోజనం కలుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, దీంతో పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూసుకోవచ్చు అని తెలిపారు. దీంతోపాటు నర్సరీ విద్యను అందించడంతో అర్హులైన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కోకల వెంకమ్మ, అమరారపు సత్యవతి జంగం అనిత, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో చెరువు మట్టి పూడిక తీత పనులు

పాలకీడు, మే,30, ప్రభాతవార్త



పాలకీడు మండలంలోని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం యాజమాన్య అధ్వర్యం లో భూగర్భ జలాల పరిరక్షణకై పాలకీడు మండలం లోని జాన్ పహాడ్ గ్రామంలో ఉన్న కొత్త కుంట చెరువు పూడికతీత కార్యక్రమం ను నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కెలావత్ కవిత కిరణ్ తమ గ్రామ రైతులందరితో కలిసి వచ్చి తమ ట్రాక్టర్లతో పూడిక తీసిన సారవంతమైన మట్టిని తమ పంట పొలాలకు తరలించుకోవటమే కాకుండా పంట పొలాలకు వెళ్ళే దారులలో ఉన్న గుంతలను కొంత మేర పూడ్చుకున్నారు. డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారి ఇట్టి బృహత్ కార్యక్రమానికి, సంకల్పానికి గ్రామ రైతులందరూ హర్షం వ్యక్తం చేసి ధన్య వాదాలు తెలిపారు.

## బిటి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

పాలకీడు, మే,30, ప్రభాతవార్త



పాలకీడు మండలంలోనివనులు ప్రారంభించిన హన్మయ్యగూడెం గ్రామం నుంచి బెట్టేగూడెం వరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన బిటి రోడ్ పనులను గ్రామ సర్పంచ్ బాణోత్ మంగమ్మ, సోమ్లి నాయక్ లు స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి గూడెం సర్పంచ్ మంద నాగయ్య, ఉప సర్పంచ్ ఒంటెద్దు సైదిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సోమ్లా నాయక్, గోవర్ధన్ రెడ్డి,కేశవరెడ్డి, చామల వెంకయ్య,శ్రీను, కర్ణకర్ , తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరకు విచ్చేయాలని ఎస్ఐ కు ఆహ్వానం

**హుజూర్ నగర్ క్రైమ్, మే30, ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ మండలం లోని శ్రీనివాసపురం గ్రామంలో జూన్1న నిర్వహించనున్న గంగమ్మ జాతర లో పాల్గొనాలని ఎస్ఐ నరేష్ ను గ్రామసర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జింకల వీరాంజనేయులు, గ్రామ యాదవ సంఘం కుల పెద్ద జింకల పెద్ద నారాయణ లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏటా గంగమ్మ జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తామని ,అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ గంగమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శాఖమూరి పాపారావు , సంజీవ గాంధీ, కట్టా సతీష్ కుమార్,జింకల గంగయ్య, జింకల పెద్ద నరసింహారావు,గుంజ రామకృష్ణ, గుండెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయకాలు కాల్చవద్దు

**హుజూర్ నగర్ రూరల్ మే 30, ప్రభాతవార్త:** వరి పంట కోసిన తరువాత వరికొయకాలు, ఇతర పంట వ్యర్థాలు కాల్చితే భూములు పంట సాగుకు పనికిరాకుండా పోతాయని హుజూర్ నగర్ తహసిల్దార్ కవిత ,ఎంపీడీవో సుమంత్ రెడ్డి,ఏవో స్వర్ణ తెలిపారు. శనివారం మండలంలోని వేపల సింగారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వారు పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రైతులు వరి పంట కోసిన తర్వాత కాల్చడం వల్ల నేలలో గల కోటానుకోట్ల సూక్ష్మజీవులు, ఇతర జీవరాశులు చనిపోయి భూమి నిర్వీర్యమైపోయి, పంటల సాగుకు పనికి రాకుండా నిస్సారం అవుతుందని అన్నారు. సూక్ష్మ జీవులు, ఇతర జీవ రాసులు చనిపోవడం వల్ల మనం ఎన్ని రకాల ఎరువులు, బస్తాలు



బస్తాలు కుమ్మరించిన వేసినా మొక్క తీసుకోలేదనీ, ఎందుకంటే ఈ సూక్ష్మజీవులు యూరియా, డి.ఏ.పి,పోటాష్,ఇతర ఎరువులను మొక్కకు గ్రహించే రూపంలోకి మార్చుతాయని తెలిపారు. మనం ఇలా వరి కోయకాలు, ఇతర పంట వ్యర్థాలు కాల్చడం వల్ల ఇవి చనిపోతాయని, అప్పుడు పంట భూములన్ని కాలక్రమంగా పంటల సాగుకు పనికి రాకుండా పోతాయని అన్నారు. పశువుల ఎరువులు, సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి వాడడం ఇతర పద్ధతులు చాలా మంది రైతులు మర్చి పోయారని, దానికి తోడు ఇలా కాల్చి వేయడం అలవాటు చేసుకున్నారని చెప్పారు. కావున రైతులందరూ వరి కొయకాలు కాల్చవద్దని కోరారు. ఎవరైనా రైతులు అలా కలిస్తే రూ. 25000 జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చక్కెర సైదమ్మ వీరారెడ్డి,కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పౌరహక్కుల ప్రాధాన్యత తెలుసుకోవాలి

**హుజూర్ నగర్ టౌన్, మే 30, ప్రభాత వార్త :** సమాజంలో సంఘజీవిగా జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరూ పౌర హక్కులను గుర్తించి వాటి యొక్క ప్రాధాన్య తను తెలుసుకోవాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శనివారం పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా పొందిన హక్కులను చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ పొందాలన్నారు. వివక్షత లేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్ బొల్లేద్దు ధన మ్మ , ఇందిరాల రామకృష్ణ రెవెన్యూ విద్యుత్ వైద్య, పురపాలక మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**గోల్డెన్ అవర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మే30, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని దీనిలో అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని రోడ్డు భద్రత చర్యల్లో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ వి సి హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, ఆర్ అండ్ బి, రైల్వే అధికారులు, ఇరిగేషన్, ఆర్టీవో, ఎడ్యుకేషన్, డిఎంహెచ్వో, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కె నరసింహా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండ ప్రజలకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకొని ప్రజలను, విద్యార్థులను, యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. రహదారుల పైన లోపాలను గుర్తించి సవరించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు పెద్ద ఎత్తున గ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసి రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా స్కూల్ బస్సులపై తనిఖీలు చేసి బస్సులు ఫిట్నెస్ గా ఉన్నాయో లేదో పరిశీలించాలని రవాణా, పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు అలాగే స్కూలు దేవాలయ పరిసర ప్రాంతాలలో మాదకద్రవ్యాలు, బెల్ట్ షాపులు,నిర్వహించకూడదని. పాఠశాలల వద్ద ఉన్న పాన్ షాపులపై నిఘ ఉంచి అక్కడ ఎలాంటి పాన్ పరాగ్, గుట్కాలు, గంజాయి అమ్మకుండా చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని, గ్రామ శివార్లలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని, స్కూల్ జోన్లో రూల్స్ పాటించాలని, స్కూల్ బస్సులలో ఫిట్నెస్ గా ఉండాలని ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయటం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అన్ని కార్యాలయాల వద్ద నో హెల్మెట్ నో ఎంట్రీ అని బోర్డ్ పెట్టాలని సూచించారు. గోల్డెన్ హావర్ గురించి అవగాహన కల్పించి రోడ్డు ప్రమాద ఘటనల్లో క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి ప్రాణాలు కాపాడాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో పౌరులు బాధ్యతగా ఉండాలని, ప్రమాద సంఘటనల్లో సహాయ సహకారాలు అందించే వారికి లీగల్ గా ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం జరగదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రమాదం పై సమాచారం అందించే డయల్ 100, 112, 108 ల గురించి ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వీటితో పాటు ప్రథమ చికిచ్చ, గోల్డెన్ హవర్ పై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలకు అధిక లోడు తో వాహనాలు కారణమ వుతాయని, ఆటోలలో, ట్రాలిల లో ఎక్కువ మందితో ప్రయాణం ప్రమాదకరమని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఎంహెచ్వో వెంకటరమణ, డీఈవో అశోక్, ఆర్టిఓ జయప్రకాశ్ రెడ్డి, డి పి ఓ యాదగిరి, డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**రేపటిలోగా మార్కింగ్ లేకపోతే రద్దు రెండో విడత లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు.. ఎల్లుండి పట్టాల పంపిణీకి ఏర్పాట్లు జిల్లాలో 3,114 ఇళ్లు పూర్తి.. 6,504 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణం ప్రారంభించని 1,119 ఇళ్ల రద్దు పై అధికారుల దృష్టి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

పేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో వేగం పుంజుకుంది. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించని లేదా స్థలాల్లో మార్కింగ్ చేయించుకోని లబ్ధిదారులకు అధికారులు చివరి హెచ్చరికలు జారీ చేశారు. రేపటిలోగా స్థలాల్లో మార్కింగ్ చేపట్టకపోతే మంజూరైన ఇళ్లను రద్దు చేసి అర్హులైన ఇతర పేద కుటుంబాలకు కేటాయించేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మొదటి విడత కింద ప్రభుత్వం 9,753 ఇళ్లను కేటాయించగా, అందులో 9,618 ఇళ్లకు పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. వీటిలో 8,499 ఇళ్లకు మార్కింగ్ పూర్తయింది. నిర్మాణాల పురోగతిని పరిశీలిస్తే 1094ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో, 542 ఇళ్లు రూఫ్ లెవెల్లో, 3,153 ఇళ్లు రూం కాస్ట్ దశలో ఉండగా, 3,114 ఇళ్లు పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నట్లు గృహనిర్మాణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. నియోజకవర్గాల వారీగా పురోగతి భువనగిరి నియోజకవర్గంలో 3,500 ఇళ్లను ప్రభుత్వం కేటాయించగా, 3,420 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 2,866 ఇళ్లకు మార్కింగ్ పూర్తయింది. 362 ఇళ్లు బేస్మెంట్ దశలో, 184 ఇళ్లు రూఫ్ లెవెల్లో, 1,114 ఇళ్లు రూం కాస్ట్ దశలో ఉండగా, 970 ఇళ్లు పూర్తయ్యాయి. ఆలేరు నియోజకవర్గంలో 3,619 ఇళ్ల కేటాయింపుల్లో 3,564 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 3,431 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. 452 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో, 230 ఇళ్లు రూఫ్ లెవెల్లో, 1,115 ఇళ్లు రూం కాస్ట్ దశలో ఉండగా, అత్యధికంగా 1,426 ఇళ్లు పూర్తయ్యాయి. మునుగోడు నియోజకవర్గంలో 1,314 ఇళ్లు కేటాయించి అన్నింటినీ మంజూరు చేశారు. 1,098 ఇళ్లకు మార్కింగ్ పూర్తికాగా, 216 ఇళ్లు బేస్మెంట్ దశలో, 47 ఇళ్లు రూఫ్ లెవెల్లో, 481 ఇళ్లు రూం కాస్ట్ దశలో, 363 ఇళ్లు పూర్తయ్యాయి.తుంగతుర్తి నియోజకవర్గంలో 635 ఇళ్లు మంజూరవగా, 544 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. 86 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో, 32 ఇళ్లు రూఫ్ లెవెల్లో, 194 ఇళ్లు రూం కాస్ట్ దశలో ఉండగా, 197 ఇళ్లు పూర్తయ్యాయి. నకిరేకల్ నియోజకవర్గంలో 685 ఇళ్లు మంజూరవగా, 560 ఇళ్లకు మార్కింగ్ పూర్తయింది. 65 ఇళ్లు బేస్మెంట్ దశలో, 49 ఇళ్లు రూఫ్ లెవెల్లో, 249 ఇళ్లు రూం కాస్ట్ దశలో ఉండగా, 158 ఇళ్లు పూర్తయ్యాయి.

### రెండో విడతకు రంగం సిద్ధం..

. మొదటి విడతలో మంజూరి అయిన ఇళ్లు నేటి వరకు ప్రారంభించని ఇళ్లను అధికారులు రద్దు చేసే ప్రక్రియపై దృశ్య సారించినట్లు తెలుస్తుంది. అలాగే కొత్త అర్హుల ఎంపిక ఆధారంగా రెండో విడత లబ్ధిదారుల జాబితా ఖరారు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రతి నియోజకవర్గానికి సుమారు రెండు వేల చొప్పున ఇళ్ల కేటాయింపులు జరగనున్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. గ్రామ సభలు, క్షేత్రస్థాయి పరిశీలనలు, కుటుంబాల ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

### గుడిసెలు లేని గ్రామాలే లక్ష్యం

. జిల్లాలో ఇంకా సుమారు గా 437 కుటుంబాలు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి రెండో విడతలో ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. గుడిసెలు లేని గ్రామాలుగా జిల్లాను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

### రద్దు జాబితాపై ఉత్కంఠ

.ఇప్పటికే మంజూరైన ఇళ్లలో కొంతమంది లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించకపోవడం, స్థల వివాదాలు, స్వచ్ఛందంగా పథకం నుంచి తప్పుకోవడం వంటి కారణాలతో 1,119 ఇళ్లు రద్దు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఇళ్లను తిరిగి అర్హులైన పేద కుటుంబాలకు కేటాయించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది.

### అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ.

. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ చేపడుతున్నాయి. ప్రతి వారం పురోగతి సమీక్షలు నిర్వహిస్తూ, నిర్మాణాలు ఆలస్యమవుతున్న లబ్ధిదారులను గుర్తించి వేగవంతం చేయాలని సూచిస్తున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో జిల్లాను ఆదర్శంగా నిలపాలనే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు.

# భూగర్భ జలాల పరిరక్షణే భవిష్యత్‌కు భరోసాస్థానిక సంస్థల అదనపు కలెక్టర్

ఏ. భాస్కర్ రావు
యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



:కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 202526 నీటి సంవత్సరానికి సంబంధించి భూగర్భ జలాల లభ్యత అంచనా కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలాల అంచనా కమిటీ తొలి సమావేశం జరిగింది. సమావేశానికి వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, అటవీ, నీటిపారుదల, ప్రణాళిక శాఖలతో పాటు సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు. 202526 సంవత్సరానికి భూగర్భ జలాల అంచనాల కోసం అవసరమైన మౌలిక సమాచారాన్ని సకాలంలో అందజేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో మండలాల వారీగా సగటున 65 శాతం అధిక వర్షపాతం నమోదైనప్పటికీ, జనవరి నెల నుంచే నీటి సమస్యలు తలెత్తడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, తద్వారా పంట నష్టాలను నివారించవచ్చని సూచించారు. భూగర్భ జలాలు నవంబర్ నెలలో మూడు మీటర్ల లోతులో, మే నెలలో ఐదు మీటర్ల లోతులో ఉండేలా చర్యలు చేపట్టడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. అత్యధికంగా భూగర్భ జలాల వినియోగం జరుగుతున్న ప్రాంతాల్లో నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా అమలు చేయాలని, పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా బోర్ల ఆధారంగా సాగుచేసే రెండో పంట వరి విస్తీర్ణాన్ని తగ్గించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా భూగర్భ జల వనరు లశాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని భూగర్భ జలాల స్థితిగతులు, అంచనా విధానం, భవిష్యత్ కార్యాచరణపై వివరించారు. అనంతరం 202526 సంవత్సరానికి సంబంధించిన భూగర్భ జలాల అంచనా నివేదికను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లాలో నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల స్థిర వినియోగం, రైతులకు అవగాహన కల్పనపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు

# ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో తళుక్కుమన్న అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ ఆణిముత్యాలు

**జాజిరెడ్డిగూడెం, మే 30 (ప్రభాత వార్త):**




శనివారం సాయంత్రం విడుదలైన బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాల్లో అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎండి అస్లాం, పి. శ్రావ్య, జి. చరణ్ ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. శ్రీదేవి హర్షం వ్యక్తం చేస్తూ, వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మధుకర్, విమల, ప్రసన్నకుమారి, రమేష్, శ్రీరాములు, స్వర్ణలత, శోభారాణి, సునంద, అంజలి, పుష్పలత, వీరన్న, నాగన్న, అంజి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌తో పాటు బిగ్ హెల్ప్ సంస్థ కార్యదర్శి ఈ. మల్లేష్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సుజాత



యాదగిరిగుట్ట మే 30, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సుజాత స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికి గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు శ్రీధర్ ఆచార్యులు కిరణ్ కుమార్ ఆచార్యులు శ్రీకాంత్ ఆచార్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ధాన్యం బస్తాల తో రైతుల నిరసన... కొనుగోళ్ల జాప్యంపై రాస్తారోకో..



రాజాపేట మే 30 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రాజాపేట మండలంలోని నమిలే గ్రామ రైతులు రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండిపోవడం, తూకం ప్రక్రియ ఆలస్యం కావడం వంటి సమస్యలపై రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో రైతులు నమిలే క్రాస్ రోడ్ పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై దాన్య బస్తాలు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల నినాదాలతో ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి వారాల తరబడి ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల భయంతో రాత్రింబవళ్లు ధాన్యం కుప్పల వద్దే కాపలా కాస్తున్నామని తెలిపారు. వర్షం కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతిని భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ధాన్యం తూకం వేసిన తర్వాత కూడా మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరుగుతోందని, దీంతో కొత్తగా వచ్చే రైతుల ధాన్యం నిల్వ చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. హామీలతో సరిపెట్టకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోళ్లు వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న డీసీఎం -ప్రయాణికులకు గాయాలు

మల్యాల /ప్రభాతవార్త



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలోగల సూర్య కాలేజీ సమీపంలో శనివారం ఉదయం ఆటో డీసీఎం వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు మహిళలకు గాయాలయ్యాయి, కాగా ఈ సంఘటనలో గాయపడ్డ మహిళలను 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు

## పొగాకు ఉత్పత్తులను నిషేధించి ప్రజల ప్రాణాలను కాపాడాలి

యాదగిరిగుట్ట మే 30, (ప్రభాత వార్త ):



పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహ శిల్దార్ మాచన రఘునందన్ 22 ఏళ్లుగా పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాలను వివరించి ప్రజలను జాగృతం చేస్తు తనదైన శైలిలో పోరాటం చేస్తున్నారు. స్కూళ్లు, కాలేజీల వద్ద పొగాకు ఉత్పత్తుల ను నిషేధించాలని సుప్రీం కోర్టు ను వేడుకున్నారు. రఘునందన్ ప్రార్థనను ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా స్వీకరిస్తున్నట్టు సర్వోన్నత న్యాయ స్థానం శుక్రవారం తెలియజేసింది. రఘునందన్ శనివారం రోజు యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నృసింహ స్వామిని దర్శనం చేసుకున్నారు. తన ప్రయత్నంకు, దైవం ఆశీర్వాదం మరింత బలం చేకూరుస్తుం దని రఘు నందన్ అభిప్రాయపడ్డారు. యాదగిరిగుట్ట లో..దారి వెంట సిగరెట్ తాగు తున్న వాళ్లకు, ధూమ పానం ప్రాణాంతకం అని వివరించారు. ప్రపంచ పొగా కు వ్యతిరేక దినోత్సవం (మే 31)సందర్భంగా.. 2026 కిలో మీటర్ల మేర తన ద్వి చక్ర వాహనం పై ప్రయాణించి నో స్మోకింగ్ ప్లీజ్.. టుబాకో అనే నినాదంతో ముందుకు వెళుతూ పొగాకుతో కాన్సర్ వస్తుందని ప్రజల కు వివరించారు. ఆయనను"పరివర్తన సైనికుడు" అని పలువురు మాచన రఘు నందన్‌ను అభివర్ణించారు.మేడ్చల్ జిల్లా కేశవరం రఘునందన్ స్వస్థలం.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చెయ్యాలి



యాదగిరిగుట్ట మే 30, (ప్రభాత వార్త ):

మండలంలోని రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఐలయ్య అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పట్టణం నుంచి తుర్కపల్లి వరకు సైకిల్ యాత్రను చేశారు. జూన్ 2వ తేదీన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంటే అధికారులపై చర్యలు తప్పవని ఆయన అధికా రులు ఆదేశించారు. మండ లంలోని మల్లాపూర్, దత్తాయి పల్లి, వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలన చేసి ధాన్యం కొను గోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవ ద్దని అధికారుల ను ఆదేశిం చారు.రైతులు తాము పండించిన ధాన్యం విష యంలో ఎటువంటి ఇబ్బం దులు పడ్డ అది అధికారులకు చుట్టుకుంటుం దని ఆయన అన్నారు. రైతన్నలు ఇబ్బం దులు కలుగకుండా చూడాల ని అధికారులను హెచ్చరిం చారు.

## మల్లేష్ కుటుంబానికి అండగా రేషన్ డీలర్లు



మోటకొండూర్, , ప్రభాతవార్త:

మండలంలోని వాడ గ్రామంలో రేషన్ డీలర్ ఏలూరు చంద్రకళ భర్త మల్లేష్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు ఆర్థిక సాయం శుక్రవారం మల్లేష్ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గంగాదేవి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, ఐతరాజు పార్వతి యాదయ్య, జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి,మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఎం డి మదర్, నారాయణపురం మండల అధ్యక్షులు దూడల భిక్షంగౌడ్, రెవెళ్ల సత్యనారాయణ, డీలర్లు పాల్గొన్నారు. ఈ ఆర్థిక సహాయానికి కృషి చేస్తున్న మండల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రతి రేషన్ డీలర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వడ్ల చోరీ.... .రైతు రాశి నుంచి 15 బస్తాల వడ్లు మాయం

రాజాపేట, మే 30 : ప్రభాతవార్త



రాజాపేట మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్ల చోరీ ఘటన కలకలం రేపింది. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రాశులుగా పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం రైతుల్లో ఆందోళనకు గురిచేసింది. గ్రామానికి చెందిన రైతు తుమ్మ ప్రశాంత్ తన పంట పొలం నుంచి తీసుకొచ్చిన వడ్లను ఐకేపీ కొనుగోలు కేంద్రంలో రాశిగా పోసి కొనుగోలు కోసం ఉంచాడు. నిన్న రాత్రి కొనుగోలు కేంద్రం వద్ద ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రైతు వద్ద రాశిని లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడ్డారు.ఈ ఘటనలో సుమారు 15 బస్తాలకు సరిపడా వడ్లు చోరీకి గురైనట్లు రైతు తుమ్మ ప్రశాంత్ తెలిపారు. ఉదయం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతు తన వడ్ల రాశి తగ్గిపోయినట్లు గుర్తించి అధికారులకు, గ్రామస్తులకు సమాచారం అందించాడు. దీంతో కొనుగోలు కేంద్రం వద్దకు రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండగా రాత్రి వేళల్లో సరైన భద్రత లేకపోవడం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సీసీ కెమెరాలు, రాత్రి భద్రతా సిబ్బంది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ధాన్యానికి పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే చోరీకి గురైన ధాన్యానికి రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో భద్రతా లోపాలు బయటపడిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రైతులు తమ ధాన్యం రక్షణపై ఆందోళన వ్యక్తం చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## చేనేత కార్మికుల సమ్మెకు సీపీఐ సంఘీభావం

రాజాపేట, మే 30 : ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని రఘునాథపురం, భావనరుషి చేనేత కార్మికుల సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది. యాజమాన్యాల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో చేనేత కార్మికులు దీక్ష చేపట్టి తమ నిరసనను కొనసాగించారు. సమ్మెకు సంఘీభావం తెలిపేందుకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం హాజరై మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లను సవరించాల్సిన యాజమాన్యాలు కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. వారం రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ యాజమాన్యాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రోజువారీ కూలిపై ఆధారపడి జీవించే చేనేత కార్మికులు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నారని, అయితే గత ఆరు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకపోవడం అన్యాయమని అన్నారు. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగినా కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సమస్యలను యాజమాన్యాలు మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని వెంటనే కూలి రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరల సవరణ చేయాల్సిన బాధ్యతను యాజమాన్యాలు విస్మరించడం సరికాదన్నారు. కార్మికులకు స్పష్టమైన హామీ ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు చేనేత కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ, వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మూల పోచయ్య, గణపురం నర్సింలు, దాసరి రమేష్, బల్ల శ్రీనివాస్, మదనాల వెంకటేష్, మదనాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

